జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## నాలుగోరోజూ నీళ్లలోనే తిరుగుతున్న 'నారా'

- నాలుగవ రోజూ వరద ప్రభావిత ప్రాంతాల్లో బాబు పర్యటన
- బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి ధైర్యం చెప్పిన సీఎం
- ప్రభుత్వం నుండి అందుతున్న సాయంపై బాధితులనే అడిగి తెలుసుకున్న చంద్రబాబు
- ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు తమకు అందాయని సీఎంకు తెలిపిన బాధితులు
- రేపటి నుండి నిత్యవసర సరుకులు అందిస్తామని, పరిస్థితులు చక్కదిద్దిన తరువాతే విజయవాడ నుండి కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా



**విజయవాడ,మహానాడు:** వరద ప్రభావిత ప్రాంతాల్లో నాలుగవ రోజూ సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం విస్తృతంగా పర్యటించారు. బాధితుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి వారిని పలకరించి ధైర్యం చెప్పారు. ఇప్పటికీ తీవ్రత ఉన్న కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉండటంతో జేసీబీపైనే

మిగతా.. 2లో







## కడుపేద జగన్

# విరాళం కోటి!

(మార్తి సుబ్రహ్మణ్యం)

వర్ధమాన నటుడు సిద్దూ జొన్నలగడ్డ వరద బాధితుల సహాయం కోసం 30 లక్షలు ఇచ్చారు.

విష్వక్‌సేన్, వెంకట్ అట్లూరి 10 లక్షలు, అనన్య నాగళ్ల రెండున్నర లక్షలు ప్రకటించారు.

– వీరంతా చిన్న నటులు. లోబడ్జెట్ సినిమాల నటీనటులు.

ప్రభాస్ రెండు తెలుగు రాష్ట్రాలకూ రెండు కోట్లు ఇచ్చారు.

### పెన్ 'కౌంటర్'



బాలకృష్ణ, మహేష్‌బాబు, ఎన్టీఆర్,అల్లు అర్జున్ రెండు తెలుగు రాష్ట్రాలకూ కోటి రూపాయలు ప్రకటించారు.

చిరంజీవి రెండు రాష్ట్రాలకూ కోటి రూపాయలు ఇచ్చారు.

అసలు తెలుగు రాష్ట్రాలతో సంబంధం లేని సోనూ సూద్ రెండు కోట్ల విరాళం ప్రకటించారు.

వైజయంతీ మూవీస్ అధినేత అశ్వనీదత్, ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు 25 లక్షలు రూపాయలు ప్రకటించారు.

– వీరిలో అశ్వనీదత్‌ను మినహాయిస్తే, మిగిలినవారంతా 20 నుంచి 60 కోట్ల రెమ్యునరేషన్ తీసుకునే బడా స్టార్లు.

సీన్ కట్ చేస్తే..

పేదల ప్రతినిధి అయిన వైకాపా అధినేత జగన్ కూడా.. భారీ వర్షాలకు నష్టపోయిన బాధితుల సహాయం కోసం.. కోటి రూపాయల 'పెద్ద మొత్తాన్ని' పెద్ద మనసుతో విరాళంగా ప్రకటించారు. ఇది నిఖిల ప్రపంచం నివ్వెరపోయే వార్తనే.

ఎందుకంటే వైసీపీ ఈ దేశంలోనే అతి పేద పార్టీలో ఒకటి. దానికంటే ముందువరసలో బీఆర్ఎస్ ఉంది. ఇటీవల ప్రకటించిన రాజకీయ పార్టీల ఆస్తుల్లో ఆ రెండు పార్టీల బ్యాంకు నగదు కేవలం 400 కోట్ల నుంచి నుంచి వెయ్యి కోట్లు మాత్రమేనట!

అయినా సరే.. తమ పేదరికాన్ని లెక్కచేయకుండా జగన్ వరద బాధితులకు కోటి రూపాయల పెద్ద మొత్తం ఇవ్వడం గొప్ప విషయమే కదా? కోటిరూపాయలంటే తమాషా కాదు. 100 లక్ష లు కలిపితే ఒక కోటి. 10వేల వెయ్యి రూపాయల నోట్లు కలిపితే ఒక కోటి. వంద రూపాయల నోట్లు ఒక లక్ష ఇస్తే ఒక కోటి.

ఇక జగన్ ఇంత పేదరికంలో కూడా, కోటి రూపాయలు ప్రకటించటం హాట్‌టాపిక్‌గా మారింది. ఎందుకంటే ఆయన పార్టీ పెట్టిన తర్వాత ఇప్పటిదాకా పార్టీపరంగా కానీ, వ్యక్తిగతంగా కానీ కుడిచేతితో కూడా రూపాయి విరాళం విదిల్చిన చరిత్ర లేదు. అందుకే ఆ హాశ్చర్యం! మరి 'అహనా పెళ్లంట' సినిమాలో, కోట శ్రీనివాసరావు లెక్క 'గుప్తదానాలు' చేస్తారేమో ఆ 'జగన్నా'ధుడికెరుక.


సిమెంట్ ఫ్యాక్టరీ, మైనింగ్, పవర్ ప్రాజెక్టు, మీడియా ఇంకా లెక్కలేనన్ని కంపెనీలకు యజమాని అయిన జగనన్న.. అంత పేదరికం గడుపుతూ కూడా కోటి రూపాయలు ప్రకటించడాన్ని, బాధితుల గుండెలు తట్టుకోలేకపోతున్నారట. అసలు చాలామంది బెజవాడ బాధితులు ఆ వార్త విని స్పృహకోల్పోయారన్నది ఒక టాక్. జగనన్నది ఇంత పెద్ద విశాల హృదయమని తెలియక, ఆయనకు ఓటు వేయలేకపోయామేనని నీళ్లలో తీరికూర్చుని విచారిస్తున్నారట. అంత పెద్ద మొత్తాన్ని ఏం చేయాలో, ఎలా పంచాలో, ఎన్ని హెలికాప్టర్లు, ఎన్ని పడవలు, ఎన్ని డ్రోన్లు తెప్పించాలో తెలియక

మిగతా.. 11లో

## బాధితుల నుంచి డబ్బులు వసూలు చేస్తే..

# జైలుకు పంపుతాం..

- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి
- ఎక్కడా ఎలాంటి అవసరమొచ్చినా అండగా ఉంటా
- బుడమేరు వద్ద గండ్లు పూడ్చే చర్యలు కొనసాగుతున్నాయి
- ప్రైవేట్ బోట్లకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తుంది
- విజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైంది..చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారింది
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వైసీపీ నేతలు అమరావతి మునిగిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.
- ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే.. వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ, మహానాడు:**

చరిత్ర ఎప్పుడూ చూడని విపత్తు ఎదురైందని.. ఆపదలో ఉన్న ముంపు బాధితులకు ఒకవైపు సహాయసహకారాలు అందిస్తూనే మరోవైపు అడ్డంకులు సృష్టిస్తున్న రాక్షసులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. నా జీవితంలో ఎప్పుడూ చూడని విపత్తు ఇది.. ప్రజలకు జరిగిన నష్టం అపారం.. ఏడు లక్షల మందికి సహాయమందించాల్సిన ఈ పరిస్థితిలో సీఎస్ దగ్గరి నుంచి మొత్తం అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపి సేవలందిస్తున్నాం. ఈ రోజు ఉదయం 11.30 గంటలకు 91 శాతం మేర బాధితులకు ఆహారాన్ని అందించగలిగాం.

ఎప్పటికప్పుడు రోజుకు రెండుమూడుసార్లు ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌ను తీసుకొని.. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని లోపాలను సరిచేసుకుంటూ స్పష్టమైన ప్రణాళికతో సేవలందిస్తున్నాం. ఎక్కడైతే ఆహారం అందలేదో ఆయా ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన అందేలా శ్రీకారంచుట్టాం. ఆహార నాణ్యతను పరీక్షించాకే బాధితులకు ఆహారాన్ని అందిస్తున్నాం. ఏ పనిచేసినా ఓ పద్ధతి ప్రకారం చేస్తూ ముందుకెళ్తున్నాం.

**యుద్ధప్రాతిపదికన గండ్లు పూడ్చివేత పనులు:**

వరద నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు మంత్రులు నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతంలోనే ఉండి.. వాటిని పూడ్చేందుకు కృషిచేస్తున్నారు. ఇప్పటికే ఒక గండిని పూడ్చారు. మిగిలిన రెండు గండ్లను పూడ్చే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నాం.

ఎక్కడైతే నీళ్లు లేవో ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాం. 182 ట్యాంకర్ల ద్వారా పెద్దఎత్తున మంచి నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నాం. మునిసిపల్ నీటి సరఫరాను కూడా పునరుద్ధరించాం. ఈ నీటిని పూర్తిగా పరీక్షించాకే తాగునీటికి ఉపయోగించేలా ఆదేశాలిచ్చాం. 62 వైద్య శిబిరాల ద్వారా వైద్యసేవలతో పాటు అవసరమైన అన్ని మందులూ అక్కడే అందిస్తున్నాం.

ఇప్పటికే 50 వరకు ఫైర్ ఇంజిన్లు

మిగతా.. 2లో

- టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వారికి నో బెయిల్
- బాబు ఇంటిపై దాడి కేసులో జోగికి సైతం బెయిల్ తిరస్కరణ
- హైకోర్టు తీర్పుతో వారి అరెస్టుకు గ్రీన్‌సిగ్నల్



## అవినాష్, అప్పిరెడ్డి, జోగి, తలశిల, నందిగం

# అరెస్టుకు రంగం సిద్ధం

**అమరావతి,మహానాడు:** ఎట్టకేలకు టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన నాటి వైసీపీ ఎంపి, ఎమ్మెల్సీల అరెస్టుకు రంగం సిద్ధమయింది. వారి బెయిల్ పిటిషన్లు కొట్టివేసిన

## మున్నేరుకు వరద ఎక్కడి నుండి వస్తుందో

# రేవంత్ రెడ్డికి తెలుసా?

- పొంగులేటి ఎస్ ఆర్ గార్డెన్స్‌ను రేవంత్ రెడ్డి కూల్చాలి
- మంత్రి విల్లాలు వక్ఫ్ బోర్డు భూముల్లో ఉన్నాయి
- ఒక్క ఇంచు నేను ఆక్రమణలు ఉన్నా కూల్చివెయ్
- కేసీఆర్ వరద సహాయం చేస్తే నువ్వు సీఎం పదవిలో ఉండి ఎందుకు?
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**హైదరాబాద్,మహానాడు:**

మున్నేరు వరద భాదితులను ఆదుకునేందుకు వెళ్తే మాపైన దాడి చేశారు. ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రులకు వాయిస్ లేదు. ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఫెయిల్ అయ్యారని ప్రజలు భావిస్తున్నారు. మున్నేరుకు వరద ఎక్కడి నుండి వస్తుందో రేవంత్ రెడ్డికి

మిగతా.. 2లో

## కేన్స్ సంస్థ గుజరాత్ తరలిపోతుందన్నది వాస్తవం

- ప్రజలను తప్పుదోవ పట్టించేలా మంత్రి అసత్యాలు
- మూడు యూనిట్లలో కీలమైన రెండు యూనిట్లు తరలిపోతున్నాయి
- కాంగ్రెస్ చేతగాని, అసమర్థ, గందరగోళ నిర్ణయాలతో పెట్టుబడి దారుల్లో అయోమయం
- ఇకనైనా కేన్స్ సంస్థ పెట్టుబడుల విషయంలో ప్రజలకు నిజాలు చెప్పాలంటూ కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, మహానాడు:**

తెలంగాణ నుంచి కేన్స్ టెక్నాలజీ సంస్థకు చెందిన అత్యంత ఆధునాతనమైన (OSAT) యూనిట్ గుజరాత్‌కు తరలిపోతుందన్నది నిజమని కేటీఆర్ అన్నారు. ఈ అంశానికి సంబంధించి నేను ట్వీట్ చేసిన తర్వాత గౌరవ మంత్రి

మిగతా.. 2లో



### బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేయండి

3లో



### ఇసుక అక్రమ రవాణా డబ్బు జగన్, భారతికి వెల్లంపల్లి అందించేవాడు

3లో



### ప్రజల కష్టాలు తీరుస్తున్నాం..

8లో



### సీఎం సహాయ నిధికి భారీ విరాళాలు

10లో

## వరదలో ముంపులో చిక్కుకున్న ప్రతీ పంచాయతీకి రూ.లక్ష వ్యక్తిగత విరాళం

- 400 పంచాయతీలకు రూ.4 కోట్లు విరాళం ఇస్తున్నా
- నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తాము
- విపత్తు వేళ కూటమి ప్రభుత్వం పకడ్బందీగా పని చేస్తోంది
- గత ప్రభుత్వ నాయకులు విమర్శలు మాని, ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేయడంపై దృష్టి పెట్టాలి
- సహాయక చర్యలకు విఘాతం కలుగుతుందనే వరద ప్రాంతాల్లో పర్యటించలేదు
- ముఖ్యమంత్రి జేసీబీ ఎక్కి మరీ విపత్తు ప్రాంతంలోకి వెళ్తున్నారు
- బుడమేరు ఆక్రమణలే బెజవాడకు శాపం
- కేంద్ర అటవీశాఖ శాటిలైట్ పర్యవేక్షణ తరహాలో నదీ పరివాహక ఆక్రమణల గుర్తింపునకు ఆలోచన చేస్తాం
- పంచాయతీరాజ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ అనంతరం విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

5లో



## బెంగాల్‌లో టీవీ9 బ్యాన్




- రిపబ్లిక్, ఏబీపీ ఆనందపై కూడా
- నిషేధపు రోగం బెంగాల్‌కూ పాకింది
- దీని ఆద్యుడు వైఎస్సే
- వివాదమవుతున్న ఏపీ జెడిపై వేటు వ్యవహారం
- ఫైనాన్స్, సీఎంఓకు తెలియకుండానే మహిళా అధికారిపై వేటు
- కమిషనర్‌ను వదిలేసి జెడిపై చర్యలా?

11లో





# నాలుగోరోజూ నీళ్లలోనే తిరుగుతున్న 'నారా'

(మొదటిపేజీ తరువాయి..)

తిరిగారు. కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి బయలుదేరి సింగ్ నగర్ ఫ్లై ఓవర్, జక్కంపూడి వెళ్లే మార్గం గుండా పైపుల రోడ్డు, వాంబే కాలనీల్లో పర్యటించారు.



ఇందిరమ్మ కాలనీ వాసులను అడిగి ఇబ్బందులు తెలుసుకున్నారు. అక్కడి నుండి అజిత్ సింగ్ నగర్, జీఎం





టవర్ వద్దకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. పాలు, ఆహారం, నీళ్లు అందాయా అని బాధితులను అడగ్గా.... ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు పళ్లు అందాయని సీఎంకు తెలిపారు. ఇళ్లలో బురద చేరి ఇబ్బందులు పడుతున్నామని సీఎంతో మహిళలు చెప్పగా...ఫైర్ ఇంజన్లతో ఇళ్లన్నీ క్లీన్ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

ఎవరూ అధైర్య పడొద్దని భరోసా కల్పించేందుకే నాలుగు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నాని తెలిపారు. రేపటి నుండి నిత్యవసర సరకులు కూడా అందిస్తామని, ప్రతి ఒక్కరినీ ఆదుకునే బాధ్యత తనదని చెప్పారు. జీఎం టవర్ వద్ద పలువురు వస్త్ర, షోరూం నిర్వహకులు కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. షాపుల్లో వస్త్రాలు, ఇతర సామాగ్రి అంతా పాడైపోయిందని, తాము అన్ని విధాలా నష్టపోయామని వాపోయారు.

మిమ్మల్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఇప్పటికే 23 బీమా



సంస్థలతోనూ చర్చిస్తున్నామని, ఏ విధంగా ఆదుకోవాలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిస్థితులన్నీ చక్కదిద్ది మీ అందరినీ మళ్లీ యధాస్థితికి తీసుకొచ్చాకే విజయవాడ నుండి తాను కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# కేన్స్ సంస్థ గుజరాత్ తరలిపోతుందన్నది వాస్తవం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేన్స్ సంస్థ తెలంగాణలోనే ఉంటుందన్నట్లుగా ప్రకటన చేశారని మండిపడ్డారు.

నిజానికి కేన్స్ సంస్థ తెలంగాణలో మూడు యూనిట్లను స్థాపించేలా ఒప్పించి వారికి అన్ని అనుమతులను ఇచ్చామని చెప్పారు. సాధారణ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్ ఒకటి కాగా అత్యంత ఆధునాతమైన (OSAT) కొంగర్ కలాన్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంది. మరొకటి PCB యూనిట్‌ను వరంగల్ లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీని ఒప్పించామని చెప్పారు.

వీటిలో కొంగర్ కలాన్‌లో ఏర్పాటు చేయాల్సిన (OSAT) గుజరాత్ కు తరలిపోయిందని, ఇక వరంగల్‌లో ఏర్పాటు చేయాల్సిన PCB యూనిట్‌పై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం కేన్స్ సంస్థ సాధారణ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్ ను మాత్రమే కొంగర్ కలాన్ లో ఏర్పాటు చేయనుందన్నారు. వాస్తవానికి (OSAT) ను కొంగర్ కలాన్ లో ఏర్పాటు చేసి ఉంటే సెమీ కండక్టర్ల రంగానికి హైదరాబాద్ లో మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కీలకమైన (OSAT), PCB యూనిట్లు తరలిపోతున్నప్పటికీ ఏమీ జరగలేదన్నట్లుగా మంత్రి గారు మాట్లాడటం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని, అసమర్థ, గందరగోళ నిర్ణయాల కారణంగా రెండు పెద్ద ప్రాజెక్ట్ లను కోల్పోవటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళ నిర్ణయాలతో పెట్టుబడి దారులు అయోమయానికి గురవుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

అతి సాధారణమైన ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్ పేరు చెప్పి కేన్స్ సంస్థ ఎటు తరలిపోలేదంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం కచ్చితంగా ప్రజలను మోసం చేయటమేనని మండిపడ్డారు. ఇకనైనా కేన్స్ సంస్థ పెట్టుబడుల విషయంలో ప్రజల ముందు నిజాలను వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మున్నేరుకు వరద ఎక్కడి నుండి

# వస్తుందో రేవంత్ రెడ్డికి తెలుసా?

(మొదటిపేజీ తరువాయి..)

తెలుసా? సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మహబూబాబాద్వెళ్లి నాపై దాడి చేసే ప్రయత్నం చేశారు.

అజయ్ కుమార్ ఆక్రమణల వలనే ఖమ్మం మునిగిందని రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు పరివాహకంలో రాజీవ్ గృహకల్ప,జలగం నగర్ కాలనీలు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. మున్నేరుకు రెండున్నర లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. ఆదివారం ఉదయం నాటికి 33 అడుగులు నీరు వచ్చింది. ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం అయింది.

ఎన్నికల ప్రచారానికి వచ్చినట్లు రేవంత్ రెడ్డి వ్యవహరించారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఎట్లా పని చేశామో ప్రజలకు తెలుసు. ఖమ్మం నగరంలో ఒక్క ఇంచు నేను ఆక్రమణలు ఉన్నా కూల్చివెయ్. నా హాస్పిటల్ కట్టి 25 సంవత్సరాలు అయింది. నా హాస్పిటల్‌కు చుక్క నీరు రాలేదు.

నా హాస్పిటల్‌కు మున్నేరుకు సంబంధం లేదు. కేసీఆర్ వరద సహాయం చేస్తే నువ్వు సీఎం పదవిలో ఉండి ఎందుకు? ప్రజలను డైవర్ట్ చేసేందుకు నిన్న మాపై దాడులు చేశారు. ఖమ్మం,పాలేరు నియోజకవర్గాల్లో మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రజల ప్రాణాలను ప్రజలే కాపాడుకున్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్ కావాలని 650 కోట్లు మంజూరు చేయించాను.

రిటైనింగ్ వాల్ ఎందుకు కట్టడం లేదో ప్రభుత్వం చెప్పాలి. భౌతికంగా మాపై దాడి చేస్తే ఖమ్మం ప్రజల భాదలు తీరుతాయా? మంత్రుల ఫంక్షన్ హాల్స్ ఆక్రమణలో ఉన్నాయని ఖమ్మం ప్రజలు అనుకుంటున్నారు. రెవిన్యూ మంత్రి కోర్టుకు వెళ్లి స్టేతెచ్చుకున్నారు. మరో మంత్రి విల్లాలు వక్ఫ్ బోర్డు భూముల్లో ఉన్నాయి. ప్రజలు తమ ఇళ్లకు వెళ్లి 36 గంటలు అయింది. మున్నేరుకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చూపాలి.

కాంగ్రెస్ నేతలు మాపై దాడులు చేశారు. హైడ్రాను మంత్రుల ఫంక్షన్ హాళ్లు,విల్లాలతో మొదలు పెట్టండి. దాడి చేసిన వారి పేర్లతో సహా సీపీకి ఫిర్యాదు చేశాము.

### పొంగులేటి ఈ ఘటన నిర్మాత..రేవంత్ రెడ్డి దర్శకత్వం: బాల్క సుమన్

ఖమ్మంలో నిన్న జరిగిన దాడి సీఎం రేవంత్ రెడ్డి దర్శకత్వంలో జరిగింది. రెవెన్యూ మంత్రి పొంగులేటి ఈ ఘటన నిర్మాత. మమ్మల్ని చంపినా చివరి రక్తపు బొట్టు వరకు తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తాం. ఇప్పటి వరకు డీజీపీ ఈ ఘటన పై స్పందించలేదు. పోలీసులు అతిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోము. సీఎం రేవంత్ ఖమ్మం లో కబ్జాల గురించి మాట్లాడుతున్నారు.

ముందు రెవెన్యూ మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి నాగార్జున సాగర్ కెనాల్ ను ఆక్రమించి కట్టిన ఎస్ ఆర్ గార్డెన్స్ ను రేవంత్ రెడ్డి కూల్చాలి. పొంగులేటి ఆక్రమణలు నిజమేనని అధికారుల బృందం నిర్ధారించింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతల కబ్జా చిట్టా బయటపెడతాం. హైడ్రా పేరిట కొంత మందిని లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేస్తున్నారు.

### తుమ్మల మనుషులే మాపై దాడి చేశారు: ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఖమ్మంలో నిన్న బీఆర్ఎస్ నేతలపై దాడి కాంగ్రెస్ గుండాల పనే. ఇప్పటివరకు ఈ ఘటన కు సంబంధించి ఒక్కరిని కూడా పోలీసులు అరెస్టు చేయలేదు. ఖమ్మం లో కబ్జాలన్నీ కాంగ్రెస్ నేతల చలవే. సీఎం రేవంత్ కు దమ్ముంటే ముందు కాంగ్రెస్ నేతల అక్రమ కట్టడాలు కూల్చాలి. భౌతిక దాడులను ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్‌కు ఉంది. వరద భాది తులను ఆదుకునే చర్యలు చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గూండాయిజాన్ని ప్రోత్సహించడాన్ని ఖండిస్తున్నాం.

### కొందరిని భయ పెట్టేందుకే ఈ దాడులు: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

ఖమ్మంలో మా నేతల మీద కాంగ్రెస్ నేతల దాడులు గర్హనీయం. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు ప్రకటించిన పది వేల సాయం ఏ మూలకు సరిపోదు. గోరంత సాయం చేసి కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో కొండంత సాయంగా ప్రచారం చేసుకుంటున్నారు.



# అవినాష్, అప్పిరెడ్డి, జోగి, తలశిల, నందిగం అరెస్టుకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

హైకోర్టు, వీరిని అరెస్టు నుంచి రక్షించలేమని స్పష్టం చేసింది. అటు నాటి విపక్ష నేత చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌కు సైతం హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ఫలితంగా బెజవాడ వైసీపీ యువనేత దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, మాజీ మంత్రి జోగి రమేష్, మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్టు ఇక లాంఛనప్రాయమే.

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నో చెప్పింది. ఇక చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేష్‌కు ధర్మానసం బెయిల్ తిరస్కరించింది . హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో వీరందరినీ పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

బెయిల్ నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేయాలని వైసీపీ నేతల తరఫు న్యాయవాదులు హైకోర్టును కోరారు. ఇందుకు సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని వైసీపీ నేతల న్యాయవాదులు వాదించారు. అయితే, సుప్రీంకోర్టు ఎప్పుడూ ఇలాంటి తీర్పు ఇవ్వలేదని టీడీపీ తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. తీర్పులను పరిశీలించిన ధర్మాసనం, తన తీర్పును వెలువరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

19 అక్టోబర్ 2021న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. పార్టీ ఆఫీసులోకి దూసుకొచ్చి, కార్యాలయాన్ని మొత్తం ధ్వంసం చేశారు. ఆఫీసులో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆఫీసులోని ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైంది.

# బాధితుల నుంచి డబ్బులు వసూలు చేస్తే.. జైలుకు పంపుతాం..

వచ్చాయి. వీటిసహాయంతో ఇళ్లలోని బురదను శుభ్రం చేసే పనులు ప్రారంభమయ్యాయి. మరో 50 వరకు అదనంగా ఫైర్ ఇంజిన్లు వస్తాయి. 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రొక్లెయిన్లు, టిప్పర్లు పెట్టి చెత్తాచెదరాన్ని తొలగించే పనులను పెద్దఎత్తున చేపడుతున్నాం. ఎక్కడా అపరిశుభ్రత అనే పరిస్థితి లేకుండా చేస్తున్నాం. ఎక్కడైనా డెడ్ బాడీలు ఉంటే వాటికి పోస్టుమార్టమ్ నిర్వహించి కుటుంబసభ్యులకు అందిస్తాం. ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందిస్తాం.

పశువుల కళేబరాలను సైంటిఫిక్‌గా డిస్పోజ్ చేస్తాం. దాదాపు 32 మంది ఐఏఎస్ అధికారులు పనిచేస్తున్నారు. 179 సచివాలయాలకు 179 మంది సీనియర్ అధికారులు లేదా ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టాం. మంగళవారం రాత్రి 9,09,191 ఆహార ప్యాకెట్లను అందించాం. బుధవారం ఉదయం 6 లక్షల ఆహార ప్యాకెట్లతో పాటు 8,50,000 కాటన్ల నీటి బాటిళ్లను, 3 లక్షల లీటర్ల పాలను పంపిణీ చేశాం. 5 లక్షల బిస్కట్ ప్యాకెట్లను కూడా అందించాం. 5 లక్షల మందికి లంచ్ ఏర్పాట్లు చేశాం.

బాధితులు సరైన విధంగా ఫీడ్ బ్యాక్ అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నా. ఈ ఫీడ్‌బ్యాక్‌ను సరైన విధంగా విశ్లేషించి ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. ఇబ్బందుల్లో ఉన్న గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లతో సేవలందించేందుకు ఆదేశాలిచ్చాం.

### వరదపై నిరంతర పర్యవేక్షణ:

పైన ఎక్కడినుంచైనా ఇన్‌ఫ్లో వస్తుందా అనే అంశంపై ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో పరిశీలన చేయిస్తున్నాం. డిపార్ట్‌మెంట్ సమాచారంతో పాటు అందుబాటులో ఉన్న వాస్సర్ ల్యాబ్స్, ఇతర సమాచారాన్ని విశ్లేషించి.. అప్రమత్తం చేసే విషయమై చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 7 మి.మీ. మేర వర్షపాతం క్యాచ్‌మెంట్ ఏరియాలో నమోదైంది. దీనివల్ల ఏడెనిమిది వేలు క్యూసెక్కులు వచ్చేందుకు వీలుంటుంది. ఇది కూడా మూడునాలుగు గంటలే ఉంటుంది.

భవానీపురంలోకి వచ్చిన నీళ్లు కొంత ప్రాంతాన్ని ముంచేశాయి. ప్రధానంగా ఈరోజు ఇబ్బందులకు కారణం బుడమేరు. ఇది ఎన్నో ఏళ్లుగా విజయవాడకు ఒక సమస్యగా తయారైంది. బుడమేరుకు రెడ్డిగూడెం నుంచి కోతులవాగు, పులివాగు, లోయబాగు, గడ్డుమడుగ లోయ ఇలా వివిధ వాగులనుంచి నీరు వస్తోంది. అయితే 20 ఏళ్లుగా విజయవాడ పట్టణం విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలోనే పెద్దఎత్తున ఆక్రమణలు పెరిగాయి. దీనివల్ల బుడమేరు నుంచి కొల్లేరుకు వెళ్లాల్సిన నీరు సరిగా వెళ్లకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది.

బుడమేరు 11 వేల క్యూసెక్కులను తట్టుకునేలా డిజైన్ చేశారు. అయితే ఇప్పుడు 70 వేల క్యూసెక్కుల నీరు రావడంతో వరద పోటెత్తింది. 1970లో దీన్ని రిపేర్ చేసి విస్తరించాలని ప్రయత్నం చేశారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2007లో బుడమేరు ప్రవాహాన్ని పోలవరం కుడికాలువకు మళ్లించాలనే ప్రతిపాదన చేశారు.

అయితే వీటీపీఎస్‌లో సమస్యలు వచ్చాయని అది కూడా ప్రారంభించి మధ్యలో వదిలిపెట్టారు. వెలగలేరులో పెట్టిన రెగ్యులేటర్ ఉన్నా అది చాలా చిన్నది. కొద్దిమొత్తంలో మాత్రమే వరద నియంత్రణకు ఇది ఉపయోగపడుతుంది. 2005లో పెద్ద వరద వచ్చింది. అప్పుడు మేమంతా ఆందోళన చేశాం. ఇక్కడున్నవారు కూడా పెద్దఎత్తున ఆందోళన చేశారు. వరద నియంత్రణ పనులు చేస్తామని రాజశేఖరరెడ్డి చెప్పినా అదికూడా వదిలేసిన పరిస్థితి. నేను అధికారంలోకి వచ్చాక రూ. 500 కోట్లు మంజూరు చేశా.

అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. బుడమేరుకు ఉన్న గండ్లను కనీసం పూడ్చి ఉంటే, ఆక్రమణలు లేకుండా ఉంటే కొంతవరకు సమస్య పరిష్కారమయ్యేది. ఎప్పుడైతే 2019 నుంచి ఆక్రమణలు బాగా పెరిగాయో కాలవే లేకుండా చేసే పరిస్థితి చేశారు. ఒకపక్క కృష్ణా నుంచి వచ్చిన నీళ్లు, మరోవైపు బుడమేరు నుంచి వచ్చిన నీళ్లతో ఎప్పుడూ లేని విధంగా బీభత్సంగా వరద వచ్చే పరిస్థితి వచ్చింది.

2019 నుంచి2024 వరకు మీరు అధికారంలో ఉన్నారా? లేదా? అధికారంలో ఉంటే బుడమేరుకు గండ్లు పడితే ఎక్కడ నిద్రపోయారు. ఎక్కడ గాడిదలు కాస్తున్నారు? అలాంటి తప్పుడుపనులు చేసి ఎదుటివారిపై బురదజల్లడం నీచాతినీచం.

చాలామంది అనుకుంటున్నట్లు ఒక్క కృష్ణా నది వల్లే వరదలు రాలేదు. కృష్ణా నది కంటే బుడమేరు వల్లే నష్టం ఎక్కువ జరిగింది. ఎక్కడికక్కడ కబ్జారాయుళ్లు వచ్చి కబ్జా చేయడం వల్లే ఈ పరిస్థితులు దాపురించాయి. అవన్నీ సర్వే చేయమంటున్నాం. పోలవరం కుడి ప్రధాన కాలువ మట్టిని కూడా దోచేశారు. ఇది చాలా దుర్మార్గం. కాలువకు సపోర్టు నిచ్చే గట్ల మట్టిని కూడా దోచుకున్నారు. దీనిమీద కూడా దృష్టిసారించి ప్రజాద్రోహులను కఠినంగా శిక్షిస్తే తప్ప ఇలాంటి సమస్యలు తప్పవు. ఒకవ్యక్తి దుర్మార్గానికి నగరం గజగజలాడింది.

అమాయకులంతా చాలా బాధపడే పరిస్థితికి వచ్చారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరముంది. మేధావుల ఆలోచనలను కూడా తీసుకొని శాశ్వత పరిష్కార మార్గంతో బుడమేరుకు వచ్చే నీళ్లని కొల్లేరుకు పంపించడం, లేదంటే కృష్ణానదికి పంపించడం ఇలాంటి ముంపు పునరావృతం కాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దానిపైనా పనిచేస్తాం.

### ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు

ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. జాయింట్ యాక్షన్ కమిటీ, టీచర్లు, పెన్షనర్లు, ఏపీ జ్యాక్ తదితర చాలా ఆర్గనైజేషన్లు, అనుబంధ ఉద్యోగ సంఘాలు వచ్చాయి. బేసిక్ ఒకరోజు వేతనాన్ని వరద బాధితుల సహాయార్థం ప్రకటించాయి. అదే విధంగా సెక్రటేరియట్ అసోసియేషన్ వారు కూడా బేసిక్ ఒకరోజు వేతనాన్ని ఇస్తామన్నారు. వీరందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

అందరం కలిసి సమష్టిగా విపత్తును ఎదుర్కోవాల్సిన అవసరముంది. ఒకరిద్దరు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు తప్ప ప్రజలందరూ స్వచ్ఛందంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. 45 డ్రోన్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందిస్తున్నాయి. సాయంత్రానికి చాలా వరకు వరద తగ్గే అవకాశముంది. రేపటికి చాలావరకు కంట్రోల్‌లోకి వస్తుంది. ఒకట్రెండు రోజుల్లోనే సాధారణ పరిస్థితులను తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నాం. ప్రజలు వ్యాధుల బారిన ప్రబలకుండా ఏమైతే చేయాలో అన్ని చర్యలు తీసుకుంటున్నాం. బాధితులందరికీ న్యాయం చేసేలా ముందుకెళ్తాం. నిత్యవసర సరుకులు కూడా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నాం.

### బురదజల్లడం.. ఎదురుదాడి చేయడం దుర్మార్గం

చేయాల్సింది చేసి ఎదుటివారిపై బురదజల్లే కార్యక్రమం చేయడం దుర్మార్గం. అహంభావం.. ధిక్కార ధోరణికి పరాకాష్ఠ. ఒక వ్యక్తి అసమర్థత వల్ల లక్షలమంది ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి దాపురించింది. తప్పుచేసిన వారు గమ్మున ఉండకుండా తిరిగి ఎదురుదాడి చేసే కొత్తవిద్యను నేర్చుకున్నారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారిని అమరావతిలో ముంచాల్సిన పరిస్థితి ఉంది.

అమరావతిని శ్మశానం అంటున్నవారిని అక్కడే పూడ్చాలి. అలా మాట్లాడుతున్న వారికి బుద్ధిజ్ఞానం ఉండాలి. ప్రజలు వింటున్నారని ఎదురుదాడి చేస్తారా మీరు! ఎదురుదాడి చేస్తే ప్రజలే బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. ఇలాంటి వారిని సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరముంది. నేరస్తులు దబాయిస్తే భయపడేవారు ఎవరూ లేరు. మళ్లీ వర్షం పడుతుందని భయపడుతున్నాం. మళ్లీ బుడమేరుకు వరద వస్తుందేమోనని కంగారుపడుతున్నాం. పరిస్థితి ఇలాగే ఉంటే మీరు ఇలా దుర్మార్గంగా మాట్లాడతారా? సమాజహితంపై మీకు బాధ్యత లేదా?

ఎక్కడో ఉండే సినిమా యాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు వస్తున్నారు. మామూలు వ్యక్తులు వచ్చి మా వంతు సాయం చేస్తామంటూ ముందుకొస్తున్నారు. ఎంప్లాయిస్‌ను ఈ రోజు పిలవలేదు. కానీ, వారే స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమవంతు సహాయం చేశారు. నేరస్తులు చేసే దౌర్జన్యాలు, అరాచకాలు ఈ రాష్ట్రంలో జరగడానికి వీల్లేదు. రాత్రింబవళ్లు ఎంతో కష్టపడుతున్నారు. ఎప్పుడూ బురదలో తిరగని అధికారులను కూడా ఫీల్డ్‌లో పెట్టి పనిచేయిస్తున్నాం.

తప్పుడు మాటలు మాట్లాడిన వారు క్షమాపణ చెప్పాల్సిందే. ఈరోజు ఉదయం కేంద్ర హోంమంత్రితో మాట్లాడి పరిస్థితిని చూసేందుకు రమ్మన్నాను. ఇలా అన్ని విధాలా మేము చేయాల్సిందంతా చేస్తుంటే రాక్షస మూక అసత్య ప్రచారం చేస్తోంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

### డబ్బులడిగితే కేసులుపెట్టి, జైల్లో పెడతాం

ప్రజలకు అందుబాటులో ఉన్న బోట్లు వారు ఎవరైనా బాధితులను డబ్బులకు డిమాండ్ చేస్తే అలాంటివారిపై కేసులుపెట్టి జైల్లో పెడతాం. ప్రజలు కూడా ఎవరికీ ఎట్టిపరిస్థితుల్లో డబ్బులు చెల్లించొద్దు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా తీసుకొని నిత్యవసర సరుకులు రేట్లు ఎవరైనా పెంచితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోమని ఆదేశించాం. ఇప్పటికే విజిలెన్స్ నిఘా కొనసాగుతోంది. కూరగాయల రేట్ల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక అవుట్‌లెట్ల ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి అందుబాటులో ఉంచుతాం.ਨ

# వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల, ఎంపీల ఒక నెల జీతం విరాళం

- మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్,మహానాడు:

వరద బాధితులను ఆదుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల, ఎంపీల ఒక నెల జీతం విరాళం ఇవ్వాలని నిర్ణయించాం.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదల వల్ల సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలవాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పక్షాన సహాయక చర్యలు చేపట్టాం. అందుకు తోడుగా బీఆర్ఎస్ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ఒక నెల జీతాన్ని వారికి అందించనున్నాం. ప్రజల కష్టాల్లో తోడుండే బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు కూడా విలయం సృష్టించిన విపత్తులో ప్రజల పక్షాన నిలబడింది. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి

- విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టండి
- వరదల నేపథ్యంలో విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,మహానాడు:

వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ క్రమంలో అధికారులు, సిబ్బంది ఏ సమస్య వచ్చినా డిస్కొంట్ సీఎండీల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో సాహసోపేతంగా సిబ్బంది పనిచేసి గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపట్టారని అభినందించారు.

విద్యుత్ పునరుద్ధరణ సమయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రతచర్యలు తీసుకొని పనిచేయాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించేరాదని అన్నారు. ప్రతి వినియోగదారుడి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎండీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. వరదల మూలంగా విద్యుత్ సంస్థకు భారీ నష్టం ఏర్పడింది, నష్టం



అంచనాలను స్పష్టంగా నమోదు చేసి వేగంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ సీఎం డి రోనాల్డ్ రోస్, జే ఎం డి శ్రీనివాస్, Osd సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రాంతాలలో ముమ్మరంగా సహాయక చర్యలు

- పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు భరోసా
- గ్రామాలలో విద్యుత్తు పునరుద్ధరణ.. వైద్య శిబిరాలు ఏర్పాటు.
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

రేపల్లె,మహానాడు:

వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని కృష్ణా నది పరివాహక ప్రాంత గ్రామాల్కైన పెనుమూడి నుండి లంకెవాని దిబ్బ వరకు బుధవారం పర్యటించారు.

ఈ సందర్భంగా లంకెవాని దిబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కృష్ణ నదికి వరదలు వచ్చి నాలుగు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంపు గ్రామాలను విజయవాడ నుంచి అనుక్షణం పర్యక్షిస్తున్నారని తెలిపారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న వరద బాధిత కుటుంబాలకు మంచినీళ్లు భోజన వసతి పాలు మందులు అందజేస్తున్నట్లు చెప్పారు.

వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన కృష్ణ తీర ప్రాంత ప్రజలకు



పెను ప్రమాదం తప్పిందని అన్నారు. కృష్ణా నదికి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున వరద వచ్చినా ఆపగలిగేమంటే నాయకులు అధికారుల సమిష్టి కృషి అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇంత పెద్ద విపత్తుని కుటుంబ సమస్యగా తీసుకొని నాయకులను, అధికారులు అప్రమత్తం చేయడంతో విపత్తు నుంచి బయట పడ్డామన్నారు.

అయితే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాపించే వంటి వ్యాధులు, విష జరాలు, ఇతర అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధతో పరిసరాలను పరిశుభ్రపరచాలని కోరారు. వరద ముప్పు ప్రాంతాల్కైన రుద్రవరం, పిరాట్లంక చెనుపల్లివారిపాలెం, గంగడి పాలెం, రాజు కాలువ తీర ప్రాంతమైన లంకెవాని దిబ్బ గ్రామాలను పరిశీలించటం జరిగిందన్నారు.

గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నివేదికలను తయారుచేసి సీఎం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. కృష్ణ నది కరకట్టను అప్పటి బ్రిటిష్ వారు నిర్మించారని 150 సంవత్సరాలుగా కరకట్టను పటిష్ట పరచక పోవడంతో, కృష్ణానది తీరప్రాంతాల వెంబడి ఉన్న కర్క అన్నిచోట్ల బలహీన పడిరదని చెప్పారు.

కరకట్ట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. తీర ప్రాంత గ్రామ ప్రజలు రవాణా సౌకర్యాలు లేక రోడ్ల అధ్వనంగా ఉండడం చేత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించాలన్నారు. గ్రామాలలో కరెంటు పోతే దాదాపు 16 గంటల పాటు విద్యుత్ సౌకర్యం లేక చిన్నారులు మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళతామన్నారు.

వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వైర్లను స్తంభాలను పునర్దరించాలని అధికారులను సూచించారు. లంకెవాని దెబ్బ గ్రామంలో వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు దాదాపు 5 కిలోమీటర్ల మేర సముద్రంలో రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు భవిష్యత్తులో ఎటువంటి వరదలు రాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధర్ రావు, గూడపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### రొయ్యల చెరువుల పరిశీలన

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లు బాపట్ల జిల్లాలోని ముంపు గ్రామాల్లో పర్యటించారు. రేపల్లె మండలంలోని మైనేనివారిపాలెం,మొర్తడ ,చట్రగడ్డ గ్రామాల్లో ఉన్న రొయ్యల చెరువులను ఇరువురు మంత్రులు పరిశీలించారు. వరదలకు రొయ్యల చెరువులు ఎలా దెబ్బతిన్నాయో స్థానికంగా ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. జిల్లాలో వరదలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ముఖ్య మంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. తద్వారా నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టం సాయం అందిస్తామని పేర్కొన్నారు.

అనంతరం మండలంలోని ముంపుగ్రామాల్లో ఒకట్కైన బొబ్బరలంక వాసులు సుమార్ 50 కుటుంబాలు ఉంటున్న పునరావాస కేంద్రానికి వెళ్లి మంత్రులు పరిశీలించారు. వారికి అందుతున్న సహాయక చర్యలపై మంత్రులు ఇరువురు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతీ ఒక్క వరద బాధితునికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేయండి

- వరదల్లో దెబ్బతిన్న వాహనాలకు త్వరితగతిన బీమా ఇచ్చే విషయంపై బీమా కంపెనీ ప్రతినిధులతో చర్చించిన సీఎం చంద్రబాబు
- ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులపై ఈఎంఐపై బ్యాంకర్ల నుంచి ఒత్తిడిచేయకుండా చూసే ప్రయత్నంలో ప్రభుత్వం
- విజయవాడ కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, బీమా కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ
- విజయవాడలో వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో సాయం చేసేందుకు బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీలతో సమావేశం
- బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు నీట మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కోల్పోయిన వైనం

విజయవాడ,మహానాడు:

కురిసిన భారీ వర్షాల్లో నష్టపోయిన వాహనాలు, భారీ వాహనాలకు సంబంధించి బ్యాంకర్లు ఇన్సూరెన్స్, ఈఎంఐ చెల్లింపులపై సీఎం చంద్రబాబునాయుడు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. భారీ వర్షాల్లో నష్టపోయిన వారిపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఈ కష్ట సమయంలో వారిని ఆదుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఏమన్నారంటే.. ఎన్నడూ చూడని విపత్తును నేడు విజయవాడ ప్రజలు ఎదుర్కొంటున్నారు.తుఫాన్లు, వరదలు గతంలో వచ్చినప్పటికీ నేటి పరిస్థితి పూర్తి భిన్నం. ఆకస్మిక వరదలతో కనీసం తాగునీరు కూడా లేని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రభుత్వం నుంచి సర్వశక్తులు ఒడ్డుతున్నాం...ప్రజలకు సహాయక కార్యక్రమాలు అందిస్తున్నాం.ఆకస్మిక వరదలతో ప్రతి ఇంట్లో వాహనాలు దెబ్బతిన్నాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు పూర్తిగా నీటమునిగాయి. కుటీర పరిశ్రమలు నడుపుకునే వారి సామగ్రి మొత్తం నీటి పాలైంది. ఫ్రిజ్ లు, టీవీలు, ఏసీలు వంటి అనేక గృహోపకరణాలు పాడైపోయాయి. నిబంధనలు సరళతరం చేసి ప్రజలకు రుణాలు ఇవ్వాలి.

10 రోజుల్లో వాహన, ఇతర బీమాను సెటిల్ చెయ్యాలి. 14 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కరించాలి. ఆన్లైన్ విధానం ద్వారా త్వరతగతిన అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలి. వరద బాధిత ప్రాంత ప్రజల రుణాలు కాల పరిమితిని రీ షెడ్యూల్ చెయ్యాలి. యుద్ధ ప్రాతిపదికన రుణాలు మంజూరు చేయాలి

వాహనాల నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ డ్యామేజ్ అయ్యాయి. వదల కారణంగా ప్రజలు సర్వం కోల్పోయి జీవితం కొత్తగా మొదలు పెట్టే పరిస్థితికి వచ్చారు. ప్రజలకు భరోసా ఇవ్వడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం, బ్యాంకులు, బీమా కంపెనీలు అందరం కలిసి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోనే మీతో సమావేశమయ్యాం.

బీమా ఉన్న వారికి, లేని వారికి రెండు కేటగిరీలుగా చేసి ఎలా సహాయం చేయాలో ఆలోచిస్తున్నాం. వరద బాధితులకు వీలైనంత ఎక్కువగా సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్.బి.ఐతో



రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోంది. ప్రభుత్వంతో పాటు బ్యాంకర్లు, ఏజెన్సీలు కూడా మానవీయ కోణంలో స్పందించాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో బాధితులు క్లెయిమ్ ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తాం

వినియోగదారుల వద్ద ఉన్న డేటాతో పాటు మునిసిపల్ శాఖ, రవాణా శాఖల వద్ద ఉన్న డేటా సహాయంతో క్లెయిమ్ లకు దరఖాస్తు చేయాలి.అన్ని శాఖల వద్ద ఉన్న డేటా మొత్తాన్ని క్రోడీకరించి...బాధితులను ఆదుకుందాం. బ్యాంకర్లు రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నాం. బాధితుల వివరాలను ప్రభుత్వం గుర్తించి బ్యాంకర్లకు ఇస్తుంది.

బాధల్లో ఉన్న వినియోగదారులను ఆదుకోవడంలో బీమా కంపెనీలు మానవీయ కోణంతో వ్యవహరించాలి. ప్రజలు లేనిదే ప్రభుత్వాలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు లేవు. వారు బాధల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడమే మన లక్ష్యం కావాలి.ప్రభుత్వం, బ్యాంకులు, కంపెనీలు అందరం కలిసి వరద బాధితులకు ఆక్సిజన్ అందిద్దాం.

లోన్లు రీషెడ్యూల్, 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చెయ్యాలనే ప్రభుత్వం ప్రతిపాదలపై చర్చించుకుని ఒకటి రెండు రోజుల్లో రావాలని బ్యాంకర్లకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు సీఎం సూచన.

# ఇసుక అక్రమ రవాణా డబ్బు జగన్, భారతికి వెల్లంపల్లి అందించేవాడు

- వరద బాధితులకు కేవలం కోటి రూపాయలే ఇవ్వడం సిగ్గుచేటు
- కృష్ణా నదికి, బుడమేరు కాలువకు తేడా కూడా తెలియని అజ్ఞాని జగన్
- బాధితులకు కేవలం కోటి రూపాయలు ఇవ్వడం దుర్మార్గం
- సిరిసిరిమువ్వ రోజా కూడా ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదం
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఫైర్



నెల్లూరు,మహానాడు:

జగన్మోహన్ రెడ్డి చేసిన పాపమే విజయవాడ ప్రజలకు శాపంగా మారిందని, ఇసుక తవ్వకాలు, కాలువల ఆక్రమణలతో విజయవాడని జగన్ నాశనం చేశారంటూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ధ్వజమెత్తారు. ఇసుక అక్రమ రవాణా డబ్బు జగన్ , భారతికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అందించేవాడు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వరద బాధితుల పట్ల జగన్మోహన్ రెడ్డికి ప్రేమ, అభిమానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడు కు పోటీగా సహాయక చర్యలో పాల్గొనాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సవాల్ విసిరారు.

బుడమేరు వాగులో వైసీపీ నేతలు వెల్లంపల్లి, అవినాష్ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు జరిపి లేవుట్స్ వేశారు. గుర్రపు డెక్క, శిల్ట్ క్లినింగ్ పేరుతో ప్రభుత్వ నిధులను వైసీపీ నేతలు దిగమింగారు.బుడమేరు వాగుకి గేట్లు ఉంటాయని జగన్ వ్యాఖ్యానించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం.

74 ఏళ్ల వయసులో చంద్రబాబు వరద బాధితుల కోసం పగలురాత్రి తేడా లేకుండా పనిచేస్తున్నారు.ముఖ్యమంత్రిగా గతంలో పనిచేసిన జగన్మోహన్ రెడ్డి, వరద బాధితుల కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి.టూరిస్ట్ జగన్ మోహన్ రెడ్డికి కాలువ ఎక్కడుందో కృష్ణనది ఎక్కడుందో కూడా తెలియదు.

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు లూటీ చేసిన జగన్, వరద బాధితులకు కేవలం కోటి రూపాయలు ఇవ్వడం దుర్మార్గం. ఇటలీ లో మేకప్ కోసం వెళ్ళిన సిరిసిరిమువ్వ రోజా కూడా ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. వరద బాధితుల సహాయార్థం నా కుటుంబం తరఫున 10 లక్షల దాకా చంద్రబాబుకు అందిస్తాం.

బుడమేరు వాగుకు గేట్లు ఉంటాయని జగన్ వ్యాఖ్యానించడం, ఆయన అజ్ఞానానికి నిదర్శనం అంటూ ఎద్దేవా చేశారు.వాగుకు, నదికి జగన్మోహన్ రెడ్డికి తేడా తెలియదంటూ కామెంట్ చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు సంపాదించిన జగన్మోహన్ రెడ్డి, వరద బాధితులకు కేవలం కోటి రూపాయలే ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. నడుము లోతు నీటిలో, జెసిబిలో తిరుగుతూ చంద్రబాబు వరద బాధితులకు అండగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. దివిసీమ ఉప్పెనలో మండలి వెంకటకృష్ణారావు తర్వాత, అంతమంది జనాలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. జగన్ ప్రభుత్వంలో వరదలు వస్తే ఆయన హెలికాప్టర్లో ఏరియల్ సర్వే చేశారని, కానీ చంద్ర బాబు మాత్రం నడుము లోతు నీళ్లలో దిగి స్వయంగా అధికార యంత్రాంగం చేత పనిచేయిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుడమేరు వాగు నుంచి, చంద్రబాబు నివాసానికి ఎంత దూరం ఉందో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

### వాడిపోయిన రోజా అనవసరంగా వాగుతోంది..

మేకప్ కోసం ఇటలీకి వెళ్లిన రోజా.. ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కోటంరెడ్డి మండిపడ్డారు. 74 ఏళ్ళ వయసులో వరద నీటిలో దిగుతున్న చంద్రబాబును చూసి. వైసీపీ నేతలు సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు. సిరిసిరి మువ్వగా ఉన్న రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందంటూ అయన హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, పిట్టి సత్యనాగేశ్వరరావు, జహీర్, కువ్వారపు బాలాజీ, ముఖ్య నేతలు అంచురి శ్రీనివాసులు నాయుడు, పసుపులేటి మల్లికార్జున్, తంబి సుజన్, మహేంద్ర రెడ్డి, అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, సెప్టెంబర్ 2024


## నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

- స్వయంగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే వసంత
- ఆహారంతో పాటు వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా
- 56 వేల ఆహారపు ప్యాకెట్లు, 20 వేల యాపిల్స్, 15 వేల అల్పాహార ప్యాకెట్లు, 65 వేల వాటర్ బాటిల్స్, 12 వేల లీటర్ల పాలప్యాకెట్లు అందజేత. 20 ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

**మైలవరం,మహానాడు:**

నియోజకవర్గంలో వరద బాధితులకు సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. నిరాశ్రయులైన వారికి ఆహారం, తాగునీరు, పండ్లు, పాలు పంపిణీ పనులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. గత ఐదు రోజులుగా గొల్లపూడిలోనే ఉంటూ అధికార, పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తూ బాధితులను ఆదుకుంటున్నారు.

విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీతో పాటు, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ప్రణాళికా బద్ధంగా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆహారపు ప్యాకెట్లను భారీగా పంపిణీ చేశారు.

వరద బాధితులకు బుధవారం నాడు 56 వేల ఆహారపు ప్యాకెట్లు, 20 వేల యాపిల్స్, 15 వేల అల్పాహార ప్యాకెట్లు, 65 వేల వాటర్ బాటిల్స్, 12 వేల లీటర్ల పాలప్యాకెట్లు అందజేశారు. 20 ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేశారు.



ఎమ్మెల్యే వసంత పిలుపు మేరకు 20 వాటర్ ట్యాంకర్లు గొల్లపూడి మార్కెట్ యార్డ్ వద్దకి చేరుకోగా వాటిని జక్కంపూడి కాలనీలోని అపార్ట్ మెంట్ నిర్వాసితులకు సరఫరా చేశారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ మహాకూటమి నేతలు తగిన సహాయ సహకారాలు అందించారు. ఎమ్మెల్యే పిలుపుతో సహాయ కార్యక్రమాలకు యువకులు, కూటమి కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.

వాటర్ ట్యాంకర్లకు ఆహార ప్యాకెట్ల వాహనాలను జతజేసి సహాయమందించడానికి ముందుకొచ్చినవారిని సమూహాలుగా విభజించి పోలీస్ సిబ్బంది సహకారంతో సహాయ కార్యక్రమాలకు పురమాయించారు. ఎమ్మెల్యే కేపి చర్యలతో జక్కంపూడి కాలనీ పరిసర ప్రాంతాల్లో వరద బాధిత సహాయక చర్యలు ఊపందుకున్నాయి.

## వరద బాధితుల సహాయానికి, సీఎంఆర్ఎఫ్‌కు వెల్లువెత్తుతున్న విరాళాలు

- విజయవాడ కలెక్టరేట్ వద్ద సీఎంను కలిసి విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ,మహానాడు:**

వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో పలువురు దాతలు తమ ఔధార్యాన్ని చూపుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి విరాళాలు అందిస్తున్నారు. విరాళాలు అందించిన వారిలో....

1. నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.25 లక్షలు
2. కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ రూ.25 లక్షలు
3. LVR & సన్స్ క్లబ్ రీడింగ్ కమిటీ సభ్యులు రూ.25 లక్షలు
4. చుక్కపల్లి రమేష్ రూ.25 లక్షలు
5. ఏపీ ఫౌల్ట్రీ అసోసియేషన్ రూ. 25 లక్షలు









6. గుంటూరు క్లబ్ రూ.10 లక్షలు
7. తెనాలి డబుల్ హార్స్ రూ.10 లక్షలు
8. ఐఏఏఎస్ ఆఫీసర్స్ వైవ్స్ అసోషియేషన్ రూ.5 లక్షలు(అందించిన వారు రేష్మా ప్రసాద్(ప్రెసిడెంట్), పద్మవల్లి(సెక్రటరీ), ప్రభా భాస్కర్, కృష్ణబాబు)
9. చిలకమర్రి శ్రీనివాసాచార్యులు రూ. 1,50,000(నగదు)
10. షేక్ బాజీ రూ.50,000
11. సీ.జగదీష్ సాయి రూ.21,000 (మంత్రి సవితమ్మ కుమారుడు, 6వ తరగతి, కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులు) విరాళం అందించారు.

ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబుకు అందించారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు వస్తున్న ప్రతి ఒక్క దాతకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- భూ ఆక్రమణల ఫలితంగానే బుడమేరు వరద ఉధృతి
- ముఖ్యమంత్రి వరద సహాయక చర్యల్లో అన్ని రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేయాలి
- వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20 వేలు తక్షణ సహాయం అందించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**నందిగామ, జగ్గయ్యపేట:**




వరదను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించాలని, వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20 వేలు తక్షణ సహాయం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. అధికారులు సమన్వయ లోపం తోనే వరద ఉధృతి నీ అంచనా వేయలేక ప్రజానీకం స్తంభించింది అన్నారు. నందిగామ కుమ్మరి బజార్‌లో నీట మునిగిన పలు కుటుంబాలను నిత్యవసర వస్తువులు సర్టిఫికెట్లు పుస్తకాలు అన్నీ తడిసిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం 25 కేజీల కందిపప్పు ఇతర నిత్యవసర వస్తువులను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.


మరణించిన కుటుంబాలకు 10 లక్షలు నష్ట పరిహారం చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగ్రంచిపోలు ముచ్చింతల వద్ద మురారి నాది గండిని మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం తో కలసి పరిశీలించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.

వరద వల్ల నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఇతర పంటలకు తక్షణసాయంగా 30 వేల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, కార్యదర్శి నక్కి లెనిన్ బాబు సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ బ్రహ్మం, సిపిఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పొన్నం నరసింహారావు, కట్ట చామంతి, మన్నే హనుమంతరావు, పేయ్యాల .వెంకటేశ్వరరావు, జి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.







## ఆ పిల్లోడి దాతృత్వం చంద్రబాబును మెప్పించింది

**విజయవాడ,మహానాడు:**

మానవ సేవే మాధవ సేవ అన్న పెద్దల మాటలు... తూ.చ. తప్పకుండా పాటిస్తూ...పది మందికీ ఆదర్శంగా ఉంటున్నాడు ఆ పిల్లోడు. మొన్నటికి మొన్న తన కిడ్డీ బ్యాంకులో దాచుకున్న 21 వేల రూపాయలతో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు, రొట్టెలు కొనుగోలు చేసి వరద బాధితులకు పంపిణీ చేశాడు. ఇవ్వడంలో ఉన్న ఆత్మ సంతృప్తి ఆ కుర్రాడిని మరోసారి బాధితులకు అండగా నిలిచేలా చేసింది. సీఎం సహాయ నిధికి బుధవారం రూ.21 వేలను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందజేశాడు. బుడ్డోడి దాతృత్వాన్ని చంద్రబాబు సైతం ముచ్చట పడ్డారు. పిల్లోడు జగదీశ్ షాయి తల్లిదండ్రులైన, బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ, వెంకటేశ్వర రావుని చంద్రబాబు అభినందించారు.

## బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని

- పెదపాడు మండలంలో అప్పన్న వీడు గ్రామంలో బుధవారం సాయంత్రం దాదాపు 500 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్
- మండలంలో మొత్తం 726 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ
- దొంగే తిరిగి దొంగ దొంగ అని అరిచినట్లు ఉంది జగన్ నిర్వాకం
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**పెదపాడు,మహానాడు:**

వరద బాధితులను ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, ఎలాంటి రాజకీయ పక్షపాతాలకు తావు లేకుండా, వరద ముంపుకు గురైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున అండగా ఉంటామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

రామిలేరు వరద ముంపుకు గురైన పెదపాడు మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన దాదాపు 726 కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తరపున నిత్యవసర సరుకులు అందించేలా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చర్యలు చేపట్టారు.

బుధవారం సాయంత్రం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో జరిగిన నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దాదాపు 500 కుటుంబాలకు స్వయంగా నిత్యావసర సరుకులు అందజేశారు.

ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "వరద సహాయ చర్యల్లో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ఎంతో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు తాము అండగా ఉన్నాం అనే భరోస కల్పించటం ఎంతో అభినందనీయం అని అన్నారు.

వరద సహాయక చర్యల్లో భాగంగా పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో ముంపుకు గురైన దాదాపు 726 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, లీటర్ మంచి నూనె, కేజీ కంది పప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళా దుంపలు, కేజీ పంచదార చొప్పున తక్షణ సహాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.

## మీ కష్టం మాది.. ఆందోళన వద్దు

- వరద బాధితులకు మంత్రి సవిత భరోసా

**అమరావతి,మహానాడు:**

'మీకొచ్చిన కష్టం మాది... మీరు ఎటువంటి ఆందోళన చెందొద్దు... చంద్రబాబు ప్రభుత్వం మీ వెంటే ఉంది' అని వరద బాధితులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత భరోసా ఇచ్చారు. బుధవారం విజయవాడ నగరంలోని 54, 55, 56 డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజుతో కలిసి ఆమె పర్యటించారు.

ముందుగా మంత్రి సవిత 54 డివిజన్ లోని నైజాం గేట్, పూర్ణానంద పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని సమకూర్చుకుని, వీధుల్లో, రోడ్లపై చెత్తను, కాలువల్లో పూడికలు తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వరద బాధితులకు ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలు, పాలు, తాగునీరు అందించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సవిత ఆదేశించారు.

### ఇంటింటికీ వెళ్లి భరోసా ఇచ్చి..

అనంతరం 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మాజీ ఎమ్మెల్యే రామరాజుతో కలిసి మంత్రి సవిత పర్యటించారు. కంసాలి పేట, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మోకాలు లోతు నీటిలోనూ ఇంటింటికీ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. పాలు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మీ కష్టం మీ ఒక్కరిదే కాదని, ఈ రాష్ట్ర ప్రజలదని అన్నారు. సీఎం చంద్రబాబు రాత్రి పగలు... నిద్రాహారాలు మాని విజయవాడ కలెక్టరేట్ లో ఉంటూ కష్టపడుతున్నారన్నారు. ప్రజలు నీటిలో ఉంటున్నారు..మీరెళ్లి ఆహారం, పాలు, బిస్కెట్లు వాటర్ బాటిళ్లు.. ఇతర నిత్యావసరాలు అందించాలని మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ఆదేశించారన్నారు.

వారందరినీ సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, చంద్రబాబు పంపితే మీ ఇంటికొచ్చామని, ఆందోళన చెందొద్దని మంత్రి కోరారు.

ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో ఇప్పటికే పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు. వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. మీకు అండగా సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ, ఇప్పటికే వరద నీరు తగ్గుముఖం పట్టిందని, సహాయక చర్యలు మరింత ముమ్మరంగా చేపట్టనున్నామన్నారు .



### చంద్రబాబుకు ధన్యవాదాలు

ఆహారం, పాలు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు అందుతున్నాయా..? అని ప్రతీ ఇంటి వద్దకు వెళ్లి మంత్రి ఆరా తీశారు. ఇందుకు స్థానికులు స్పందిస్తూ, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సమయానికి అన్నీ అందుతున్నాయని, తమకు ఏ లోటూ లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కష్టంలో అండగా నిలిచిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు మంత్రి సవిత... ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. వరద బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా ఉపాధ్యక్షులు షేక్ ఆషా, స్థానిక నాయకులు డీవీ సుబ్బారావు, మహ్మద్ జాహీద్, బోను జయశంకర్, పాలేటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉదయం నుంచి మోకాలు లోతు నీటిలో...

56 వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేటలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వరద సహాయక కార్యక్రమాల్లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఆ ప్రాంతంలో ప్రతి వీధిలోకి...ప్రతి ఇంటి వద్దకు మోకాలు లోతు నీటిలో వెళ్లారు. ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం భరోసా అందిస్తూ మంత్రి పర్యటన సాగింది. మంత్రి సవిత వరద సహాయక సేవలపై స్థానికులు కొనియాడారు. ఆపత్కాలంలో అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, సెప్టెంబర్ 2024



## చంద్రబాబు శ్రమకు తోడ్పాటుగా స్వచ్ఛంద సంస్థలు

● జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ,మహానాడు: నగరానికి వరద విపత్తు వచ్చిన నాటి నుంచి నేటి వరకు కూడా రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని ప్రజలను కాపాడు కునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని ఆయన శ్రమకు తోడ్పాటుకు స్వచ్ఛంధ సంస్థలు కూడా ముందుకు వచ్చి వరద బాధితులకు ఆహారం అందించడం జరుగుతుందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు.

బుధవారం సాయంత్రం బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్లో పరద బాధితులకు ఏ.పి హెరీటల్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వరద బాధతుల కోసం ఆహారం తయారుచేసి స్వచ్ఛంధంగా ప్యాకింగ్ చేస్తున్న వివిధ సంఘాల వారిని, విద్యార్థులను, మహిళలను, యువతను జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అభినందించారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హెరీదాలో చంద్రబాబు నాయుడు 74 సంవత్సరాల వయస్సులో కూడా కాలుకు బలవం కట్టుకుని నడుములోతు నీటిలో, గంటల తరబడి ట్రాక్టర్లపై, ప్రాక్లన్పై నిలబడి పరదప్రాంతంలో పర్యటిస్తు న్నారన్నారు. తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు ఎప్పటి కప్పుడు వరద ప్రాంతాల్లో పర్యటించి, అధికారులను పరుగులు పెట్టించి వరద బాధితులకు అండగా ఉంటున్నారన్నారు.

వేలాది మందికి ఏ.పి హెరీటల్స్ వారు వేడివేడిగా వెజిటబుల్ పలావ్ తయారు చేసి అందిస్తున్నారని వారందరికి నగర ప్రజల తరుపున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. గతంలో కృష్ణా వరదలు చూసి వారికి ఆ కష్టం రాకుండా చేస్తానని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేశారని, దాని ఫలితమే నేడు ఇంత వరద వచ్చినా కృష్ణలంక ప్రజలు దైర్యంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెూటల్స్ అసోసియేషన్ ఏ.పి అధ్యక్షులు ఆర్.వి. స్వామి, విజయవాడ అధ్యక్షులు పి.వి.రమణ, సభ్యులు రాఘవ, సంజయ్ జైన్ తదితరులు ఉన్నారు.

## బాధితుడికి ఇంటి దగ్గరకే ఆహారం, మంచినీరు, మందులు

● మంత్రి కొలుసు పార్థ సారధి

విజయవాడ,మహానాడు: ప్రతి వరద బాధితుడికి ఇంటి దగ్గరకే ఆహారం, మంచినీరు, మందులు అందించా లని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన విజయవాడలోని కృష్ణలంక,సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వరద భాదితులను పరామర్శించారు.

వరద ప్రభావం తగ్గటంతో భాదితులకు ప్రభుత్వం నుంచి మెరుగైన సహాయం త్వరలోనే అందుతుందని, అధికారులు నష్టాన్ని అంచనా వేస్తారని మంత్రి తెలియ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు వల్ల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా నివారించ గలిగామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలను తీసుకుంటున్నారని తెలిపారు.

అదే విధంగా రాష్ట్ర మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరూ సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారని మంత్రి పార్థ సారథి పేర్కొన్నారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచి ఉందని అవసరమైన చోట నీటిని మోటార్లతో బయటకు బయటకు తోడిస్తామని మంత్రి భాదితులకు హామీ ఇచ్చారు.

మంత్రి పార్థ సారథి స్వయంగా ట్రాక్టర్ నడిపి సింగ్ నగర్ బాధితుల వద్దకు వెళ్ళి కూర గాయలు,పండ్లు, పాలు, మజ్జిగ,మంచి నీరు,ఆహర పదార్థాలను అందించారు.సింగ్ నగర్లో పరిస్థితులు క్రమేపి మెరుగుపడుతున్నాయని చెప్పారు.భాధితులు దగ్గరికే మంత్రులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు సహాయం అంద చేస్తారని మంత్రి బాధితులకు



భరోసా కల్పించారు.

ఎవరూ అధైర్య పడవద్దని,ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వరదసహాయం ప్రతి బాధితుడికి అంద చేయటం జరుగుతుందని మంత్రి పార్థ సారథి స్పష్టం చేశారు. భాదితులకు సహాయం అందించటంలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాలు,ప్రజా సంఘాలు బాగా పని చేస్తున్నాయని మంత్రి అన్నారు. రామలింగేశ్వర నగర్లోను, విజయవాడ కృష్ణలంకలోని వరదభాదితుల శిబిరంలో ఏలూరు శాసన సభ్యులు బి.రాధా కృష్ణ ఏర్పాటు చేసిన దుప్పట్లు, ఆహార పదార్థాలను మంత్రి బాధితులకు తులకు అంద చేశారు.

ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు పి.అశోక్ బాబు,మాజీ మంత్రి, శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, మాజీ శాసన సభ్యులు గంటా మురళి,పార్టీ నేతలు బొప్పన భువకుమార్, రొండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ టెండర్ల ద్వారా నగరంలో రహదార్లు శుభ్రత

విజయవాడ,మహానాడు: బుడమేరు వరద కారణంగా విజయ వాడ నగరంలో బురద మయంగా మారిన వివిధ రహదారులను రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 43 అగ్నిమాపక కేంద్రాలకు చెందిన ఫైర్ టెండర్లను విజయవాడ నగరానికి తీసుకు వచ్చి పెద్ద ఎత్తున క్లినింగ్ చర్యలు చేపట్టారు.




అదే విధంగా వరదలతో ఇళ్ళలో పేరుకుపోయిన బురదను తొలగించి ఇళ్ళ పరిసరాలను శుభ్రం చేసుకునేందు ఈఫైర్ టెండర్లను వినియోగించుకో వచ్చును.

వివిధ ఫైర్ టెండర్లను వార్డుల వారీగా పంపి పలు రహదారులపై పేరుకుపోయిన చెత్తా చెదారాలను, బురదను నీటితో శుభ్రం చేయడం జరుగుతోంది.

## వరదలో ముంపులో చిక్కుకున్న ప్రతీ పంచాయతీకి రూ.లక్ష వ్యక్తిగత విరాళం

విజయవాడ,మహానాడు: 'అనుకోని ప్రకృతి విపత్తు వరదల రూపంలో ఆరు జిల్లాల్లో, ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాపై విరుచుకుపడిన వేళ కూటమి ప్రభుత్వం బలంగా పని చేసింది. వరద బాధితులకు భరోసా ఇచ్చేలా యంత్రాంగం కదిలింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ, ఎన్నో సవాళ్లు పాలనలో కనిపిస్తున్నా సమర్థంగా యంత్రాంగాన్ని నడపడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమ'ని ఉపముఖ్యమంత్రి వర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.

చంద్రబాబు అనుభవం, పాలనలోని మెలకువలు ఈ విపత్తును ఎదుర్కోవడంలో బాగా పని చేశాయన్నారు. బుడమేరు డ్రెయిన్ విపత్తే విజయవాడకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు వంకలు వాటి సహజ సిద్ధగమనానికి విరుద్ధంగా మానవ నివాసాలు వెలుస్తుండడం వల్లే పరిస్థితి తీవ్రంగా మారుతోందని చెప్పారు. బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాల యంలో రాష్ట్రంలోని పంచాయతీరాజ్ అధికారులు, గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల అధికారులు, సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.



వరదల వేళ పంచాయతీరాజ్ సిబ్బంది పనితీరు, క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాన్ని టెలీకాన్ఫరెన్స్ లో వివరించారు. వరదల వేళ అంకితభావంతో ప్రజలకు సేవ లందించాలని పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా విభాగం సిబ్బందికి సూచించారు.

అనంతరం విలేకరుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ "బుడమేరును ఆక్రమించి దాని సహజ స్వరూపాన్ని పూర్తిగా నాశనం చేసిన నిర్మాణాల వల్లనే విజయవాడకు వరద విపత్తు వచ్చిందన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, డ్రెయిన్లు, వాగులు, వంకలు, చెరువుల్ని ఆక్రమించి ఇష్టానుసారం లే అవుట్లు వేయడం, ఇళ్లు నిర్మాణం చేయడం వల్ల చిన్నపాటి వర్షాలకు కూడా పెద్ద నష్టం తప్పడం లేదన్నారు. ఇది ఏ ఒక్కరి తప్పో, ఏ ప్రభుత్వం తప్పో అని చెప్పనని, గత కొంత కాలంగా ఈ ఆక్రమణలు సాగుతూనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో కనీసం దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు.

### విమర్శలకు ఇది సమయం కాదు.. కలిసి పని చేద్దాం రండి

74 ఏళ్ల వయసులో మూడు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులను ఆదుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటే ఆయన శ్రమను గుర్తించకుండా గత ప్రభుత్వ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం సరికాదన్నారు. వరద నీటిలో దిగి, ప్రొక్లైనర్లు ఎక్కి, బోట్లలో బాధితుల వద్దకు వెళ్తున్నారని, ఇది విమర్శలు చేసే సమయం కాదన్నారు.

వరదల్లో చిక్కుకున్న వారి కోసం అందరూ నిద్రాహారాలు మాని కష్టపడుతున్నారన్నారు. ప్రజలకు వచ్చిన సమస్య ఏదైనా రాజకీయాలకు అతీతంగా స్పందించాలన్నారు. గత ప్రభుత్వ నాయకులు కూడా అనవసరమైన విమర్శలు మానుకుని సహాయక చర్యల్లో పాల్గొనే విషయంలో ముందుకు రావాలని, అంతా కలిసి ప్రజలకు సహాయ పడదామన్నారు.

అంతే తప్ప పని చేసే వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు తగిన విధంగా సహాయం అందిస్తుందని, సాంకేతి కతను వినియోగించుకుని బాధితులకు సహాయపడడంతో పాటు మంత్రులంతా క్షేత్ర స్థాయిలో తీవ్రంగా శ్రమిస్తున్నా రన్నారు. గత ప్రభుత్వ నాయకులు కూడా దానిలో పాలు పంచుకోవాలన్నారు.

### నేను పర్యటిస్తే ఎలా ఉంటుందో గత ప్రభుత్వ నాయకులు వస్తే చూపిస్తా

నేను కనిపించడం లేదంటూ, వరదల వేళ విజయవాడ రాలేదంటూ విమర్శలు చేస్తున్న గత ప్రభుత్వ నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలన్నారు. విపత్తు వేళ నేను క్షేత్ర స్థాయికి వెళ్తే నా చుట్టూ జనం గుమిగూడి సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పోలీసులు, ఇతర అధికారుల పని తీరుకు విఘాతం కలుగుతుందని, ఈ కారణం చేతనే అధికారుల సూచనమేరకు క్షేత్రస్థాయికి రాలేదు తప్పితే మరేమీ కాదన్నారు.

ఇంకా నాపై విమర్శలు చేయాలి అనుకునే గత ప్రభుత్వ నాయకులు ఎవరైనా నాతోపాటు పర్యటనకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా చూపిస్తానన్నారు. వాళ్లు సోషల్ మీడియాలో మాట్లాడడం కాదు, క్షేత్ర స్థాయికి రండన్నారు. వరద బాధితులకు మీవంతు సహాయం చేయండి. అంతేగాని ఆపద వేళ అనవసరపు విమర్శల వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు.

గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను పూర్తి గాలికి వదిలేశారు. కనీస నిర్వహణకు కూడా నిధులు ఇవ్వ లేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నమయ్య డ్యాం కొట్టుకు పోవడం వెనుక ఇసుక మాఫియాకి సహకరించడమే ప్రధాన కారణమన్నారు. చెయ్యేరు నది మీద అన్నమయ్య డ్యాం కొట్టు పోయేంత వరద వచ్చినా కనీసం గత ప్రభుత్వం స్పందించ లేదన్నారు.చుట్టుపక్కల గ్రామాల వారిని అప్రమత్తం చేయలేదు. అన్నమయ్య డ్యాం లష్కర్ రామయ్య వేలాది మందిని అప్రమత్తం చేసి కాపాడారన్నారు. అప్పుడు కూడా గత ప్రభుత్వం స్పందిం చకపోవడం కచ్చితంగా మానవ తప్పిదమన్నారు. అయితే ప్రస్తుత వరదలు పూర్తిగా ప్రకృతి విపత్తు అని స్పష్టం చేశారు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక విధులు

వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ బాధితులకు ధైర్యం చెబుతున్నారు. యంత్రాంగాన్ని పర్యవేక్షిస్తున్నారు. నేషనల్ డిజాస్టర్ ఫోర్స్, ఎయిర్ ఫోర్స్, నేవీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా బాధితుల కోసం పని చేస్తున్నాయి. అనుకోని వరదల వల్ల మొత్తం ఆరు జిల్లాలపై ప్రభావం పడింది. ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లాపై అధిక ప్రభావం పడింది. వరదల వల్ల 29 మంది మృతి చెందితే, ఇద్దరు గల్లంతయ్యారు. 200 పశువులు, 59,848 కోళ్లు మృత్యువాతపడ్డాయి. పశువులకు సైతం 131 హెల్త్ క్యాంపులు నిర్వహించి 8,741 పశువులకు వైద్యం అందించాం. 60 పడవలు దెబ్బతిన్నాయి.

పంచాయతీరాజ్ పరిధిలో 233 కిలోమీటర్ల మేర రోడ్లు



పాడయ్యాయి. 40 రోడ్డు బ్రిడ్జిలు తెగిపోతే, దీనిలో 11 పునరుద్ధరించాం. 41 కల్వర్టులు నాశనం అయితే ఒక కల్వర్టు పునరుద్ధరించాం. 11 సహాయక శిబిరాలు కూడా పాడయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్ తరఫున 26 బృందాలు, ఎస్డీఆర్ఎఫ్ తరఫున 22 బృందాలు, నేవీ నుంచి రెండు బృందాలు సేవలు అందిస్తున్నాయి. నిత్యావసర వస్తువులు, మెడికల్ కిట్లు డ్రోన్ల ద్వారా అందిస్తున్నాయి. సుమారుగా 386 పంచాయతీలు పూర్తిగా వరదల్లో మునిగిపోయాయి. పంచాయతీ రోడ్లను మెరుగుపర్చేందుకు వెంటనే పనులు చేసేందుకు రూ.2.15 కోట్లు, శాశ్వతంగా పనులు చేసేందుకు రూ.94 కోట్లు ప్రతిపాదనలు వచ్చాయి. వరద అనంతరం శానిటేషన్ మెరుగుదలకు, రక్షిత మంచినీరు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. 175 బృందాలు విజయవాడ అర్బన్ లో శానిటేషన్ పనులు చేస్తాయి.

ఒక్కో బృందంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఇతర నిపుణులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. వరదలు లేని జిల్లాల్లో 688 మందిని పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకువస్తున్నాం. వరదల అనంతరం తాగునీటి వలనె వ్యాధులు ప్రబలే అవకాశం ఉండ డంతో సూపర్ క్లోరినేషన్ చేసి తాగునీరు అందించనున్నాం. శక్తివంచన లేకుండా పని చేసిన పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకునే బాధ్యత నేను తీసుకుంటాను.

### ఒక్కో పంచాయతీకి రూ. లక్ష విరాళం.. తెలంగాణకు రూ. కోటి విరాళం

అనుకోని వరదల వేళ నష్టపోయిన వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధికి ఇప్పటికే రూ. కోటి విరాళం ప్రకటిం చాను. అయితే పరిస్థితిని సమీక్షించిన తర్వాత చేసిన సహాయం తక్కువ అనిపించింది. దీంతో వ్యక్తిగతంగా మరోసారి వరదల వల్ల నష్టపోయిన 400 పంచాయతీలకు ప్రతి పంచాయతీకి రూ. లక్ష చొప్పున నా వ్యక్తిగత సహాయం అందిస్తా. ఇవి నేరుగా పంచాయతీల ఖాతాల్లో చేరేలా చర్యలు తీసుకుంటాను.

ఈ డబ్బుతో ఆయా పంచాయతీలు వరద నుంచి కోలు కోవడానికి అవసరం అయిన పనులను చేసుకోవడానికి వీలుం టుంది. దీంతో పాటు తెలంగాణ సైతం వర్షాలకు దెబ్బతింది. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసి అందజేస్తాను.

ప్రస్తుతం అంతా విపత్తు వేళ విరాళాల ద్వారా తగిన విధంగా స్పందిస్తున్నారు. విరాళం ఇస్తే పారదర్శకంగా వ్యయం చేసి సాయం పక్కాగా అందుతుంది అనే విశ్వాసం కలిగితే కచ్చితంగా స్పందిస్తారు. నేను పంచాయతీలకు వ్యక్తిగతంగా ఇస్తున్న రూ. 4 కోట్లతో ఎలాంటి పనులు పారదర్శకంగా చేస్తారో పరిశీలిస్తాను.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అభయ హస్తం ఇచ్చి అండగా నిలుస్తోంది. పెండింగ్ లేకుండా నిధులను అంద జేస్తోంది. రాష్ట్రంలో దారుణమైన ఆర్థిక పరిస్థితుల మీద ఇటీవల శ్వేతపత్రాలు విడుదల చేశాం. అనుకోని విపత్తు వేళ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు బాధితులని ఆదుకునేందుకు ముందుకు రావాలి.

### ఆక్రమణల తర్వాత ధ్వంసం కంటే... ముందుగా గుర్తించే వ్యవస్థ ఉండాలి

కేంద్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవులపై పూర్తి స్థాయి పర్యవేక్షణ వ్యవస్థ ఉంటుంది. ఏ మాత్రం అడవుల్లో చిన్న అతిక్రమణ జరిగినా శాటిలైట్ చిత్రాల ద్వారా వాటిని నిమిషాల్లో గుర్తించే సాంకేతికత వారి దగ్గర ఉంది. అలాంటి సాంకేతికత నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులను ఆక్రమించే వారిపైనా ఉంటేనే ఎప్పటికప్పుడు ఆక్రమణలను గుర్తించవచ్చు. విపత్తుల నుంచి రక్షించుకోగలం.

ఒక అక్రమ నిర్మాణాన్ని ధ్వంసం చేసే కంటే.. దాన్ని నిర్మించక ముందే అడ్డుకోవడం ఉత్తమ మార్గం. ఒక నిర్మాణాన్ని లేదా నివాసాన్ని తొలగించాలంటే సామాజిక పరిస్థితులు, న్యాయపరమైన అడ్డంకులు బోలెడు ఉంటాయి. వాటన్నింటినీ సరైన చర్చల ద్వారా, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా మాత్రమే అధిగమించవచ్చు. హైదరాబాద్ లో హైడ్రా చేస్తున్న పని సరైనదే. అయితే ఏ ప్రభుత్వం అయినా ముందుగా నిర్మాణాలు జరగకుండా అడ్డుకోవాలి.

గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు నివాస కాలనీలు కట్టబెట్టింది. అంటే వరదలతో మునిగిపోయే ప్రాంతాలను ఎంపిక చేసి ప్రజలకు నివాసాలు కేటాయించడం ఎలాంటి చర్యో అర్థం అవుతుంది. క్షేత్ర స్థాయిలో పంచాయతీ లేఅవుట్లు వేసినప్పుడే దాన్ని అడ్డుకుంటే మొదట్లోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవచ్చు.

### ఏలేరు వరదపై అప్రమత్తం చేశాము .. కృష్ణా నదిలో వరద క్రమంగా తగ్గుతోంది

బుధవారం నాటికి 3.05 లక్షల క్యూసెక్కుల వరద మాత్రమే వస్తోంది. అయితే గోదావరి వైపు క్రమంగా వరద పెరుగుతున్న దృష్ట్యా కాకినాడ కలెక్టర్ ను అప్రమత్తం చేశాం. పిఠాపురం నియోజకవర్గంలో ఏలేరు జలాశయానికి వరద ముప్పు ఉంది. ఇప్పటికే 20.2 టి.ఎం.సి.ల నీరు వచ్చింది. ఈ సాయంత్రానికి కొంత మేర నీళ్ళు కిందకు వదులుతారు.

ప్రభావిత ప్రాంతాలను ఇప్పటికే అప్రమత్తం చేశాం. పిఠాపురం నియోజకవర్గ వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలకు శాశ్వత ప్రత్యామ్నాయం, పరిష్కారం చూపేలా ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి ఈ విపత్తు వేళ సాయం అందించేందుకు ముందుకు రావాలి" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, డైరెక్టర్ కృష్ణ తేజ పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 05, సెప్టెంబర్ 2024

## వరద ప్రాంతాలకు 5 టన్నుల పశుదాణా

- ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆదేశాలు
- పంపిణీ ప్రారంభించిన అధికారులు

**విజయవాడ, మహానాడు:**
వరద ప్రభావిత గ్రామాల్లోని పశువుల కోసం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ యుద్ధ ప్రాతిపదికన దాణా సమకూర్చారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షణలో అవనిగడ్డ సబ్ డివిజన్ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు నియోజకవర్గానికి ఐదు టన్నుల పశువుల దాణా మంజూరు చేయించారు. నాగాయలంకకు రెండు టన్నులు, ఈలచెట్ల దిబ్బకు రెండు టన్నులు, అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంకకు ఒక టన్ను పశువుల దాణా మంజూరు చేసినట్లు సాంబశివరావు తెలిపారు.



దక్షిణ చిరువోలులంక గ్రామం వద్ద బుధవారం పశు పోషకులకు మోదుమూడి పశు వైద్యాధికారిణి డాక్టర్ సుధారాణి దాణా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, గుడివాక శేషుబాబు, కర్రా సుధాకర్, బచ్చు రఘునాథ్, బచ్చు రాఘవయ్య పాల్గొన్నారు.




## మేము ఉన్నాం మీకు అండగా...

- భారీగా ఆహార పొట్లాలు సిద్ధం చేసిన మంత్రి మండిపల్లి

**విజయవాడ, మహానాడు:**
మేము ఉన్నాం మీకు అండగా అంటూ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వరద బాధితుల కోసం భారీ ఆహార పొట్లాలను సిద్ధం చేశారు. జక్కంపూడికి 35,000, సింగ్ నగర్ కి 50,000, విజయవాడ వెస్ట్ 15,000, గన్నవరం 5000 పంపిణీ కోసం స్వయంగా పౌష్టికాహారాన్ని తయారు చేయించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇంకా... రెండు ట్రక్కుల నిండా లక్ష మంచి నీటి వాటర్ బాటిల్స్, రెండు ట్రక్కుల నిండా ప్యాకింగ్ చేసిన 2 లక్షల యాపిల్స్, రెండు ట్రక్కుల నిండా అరటిపళ్ళు, రెండు ట్రక్కుల నిండా బిస్కెట్లు, బ్రెడ్ వంటి పౌష్టికాహారాన్ని పంపించారు. వరద ముంపు వల్ల నష్టపోయిన మేమున్నాం మీకు అండగా అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మంత్రి నారా లోకేష్ సూచనలతో స్పందించారు. బాధితులకు కనీస ఆహార అవసరాలు నిమిత్తం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో వద్ద ఆహారం తీసుకెళ్లే వాహనాలకు జెండా ఊపి మంత్రి ప్రారంభించారు.

## తెలుగు రాష్ట్రాల్లో కాల్స్, డేటా అదనం

- ఎయిర్‌టెల్ కంపెనీ నిర్ణయం

**హైదరాబాద్, మహానాడు:**




భారీ వర్షాల దృష్ట్యా ఏపీ, తెలంగాణలోని యూజర్లకు అదనంగా 4 రోజులు కాల్స్, డేటా అందించనున్నట్టు ఎయిర్‌టెల్ కంపెనీ ప్రకటించింది.

- ప్రీపెయిడ్ యూజర్లకు అదనంగా 4 రోజుల వ్యాలిడిటీ.
- అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 1.5GB మొబైల్ డేటా.
- పోస్ట్‌పెయిడ్ యూజర్ల బిల్లు చెల్లింపునకు 7రోజుల పాటు గడువు పొడిగింపు.
- ఇంటికి వైఫై కనెక్షన్ ఉన్న వారికి 4 రోజుల అదనపు వ్యాలిడిటీ.

## ఘోరమైన విపత్తు.. ప్రతి ఒక్కరూ ఆదుకోండి

- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజ్ఞప్తి

**విజయవాడ, మహానాడు:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విజయవాడ లోని ఏడో డివిజన్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో కలిసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ముంపు బాధితులకు ఆహారం అందజేస్తూ, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. బుధవారం ముఖ్యంగా అల్లూరి పరమాత్మ వీధి, బందుల దొడ్డి సెంటర్, చంద్ర నాగేశ్వరరావు నగర్, తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే బాధితులకు భరోసా కల్పించారు.

శ్రీ కనక దుర్గాదేవి ఆలయం మాజీ చైర్మన్ సూర్యకుమారి, డివిజన్ నాయకులు పడమటి సతీష్, బెల్లం కొండ రమణ, సాయి సాత్విక్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు సాయి శ్రీనివాసులు కలిసి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఘోరమైన విపత్తును ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని, వారి కష్టం చెప్పడానికి మాటలు రావడం లేదని కలిసికట్టుగా ఎదుర్కొందామని ఎమ్మెల్యే సురేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాలపాటి చైతన్య, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, మధు రెడ్డి, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్, మాజీ కార్పొరేటర్ రత్నాకర్, టి ఎన్ ఎస్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ రేపాకుల శ్రీనివాస్, మహిళ ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి, స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.



**జైనూర్‌లో ఆదివాసీ మహిళపై జరిగిన సంఘటనపై రాష్ట్ర మహిళా కమీషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద బాధిత మహిళా చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి విచారణ జరిపారు .**

## గుంటూరు ఆర్టీసీ డిపోకి రూ.26 లక్షల నష్టం

**గుంటూరు,మహానాడు:**
భారీ వర్షాల కారణంగా ఆర్టీసీకి రూ.26 లక్షల నష్టం వాటిల్లింది. గుంటూరు 1, 2 డిపోల్లో మొత్తం 184 బస్సులు ఉండగా 44 బస్సులు నీట మునిగాయి. దాదాపు బస్టాండ్ పూర్తి స్థాయిలో నీటిలో మునగడంతో బస్సు ఇంజన్లు, ఎయిర్, ఆయిల్ ఫిల్టర్లతో పాటూ విడిభాగాలను కడప, నెల్లూరు జిల్లాల నుంచి దిగుమతి చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే బస్సులకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అంటున్నారు.

## వరదలను అడ్డుకోలేదని 30 మందికి మరణశిక్ష

- ఉత్తర కొరియా అధినేత కిమ్ నియంతృత్వ పాలన



ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ నియంతృత్వ పాలన మరోసారి బయట పడింది. ఇటీవల ఆ దేశం భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విపత్తు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. దాదాపు 30 మంది ప్రభుత్వ అధికారులకు మరణశిక్ష అమలుచేయాలని కిమ్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## సీఎంఆర్ఎఫ్‌కు విజయనగరం జిల్లా సమాఖ్య 10 లక్షల విరాళం

**విజయవాడ,మహానాడు:**
బుడమేరు వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిక మరియు సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా స్వయం సహాయక సంఘాల సమాఖ్య ముఖ్యమంత్రి సహాయ నిధికి పది లక్షల



రూపాయల విరాళం ఇచ్చారు.

ఇటీవల సంభవించిన వరదల్లో సర్వసం కోల్పోయిన బాధితుల సహాయార్థం విజయనగరం జిల్లా సమాఖ్య నాయకులు 10 లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి కె వెంకట సత్యవతి, గంట్యాడ మండల సమాఖ్య అధ్యక్షురాలు పి జనని, జిల్లా సమాఖ్య మేనేజర్ పి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆదేశాలతో క్షేత్రస్థాయిలో సరుకుల పంపిణీ

- ఎమ్మెల్యే అరవిందబాబు


**విజయవాడ, మహానాడు:**
కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడాన్ని మించిన సేవ ఏముంటుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కృష్ణా వరదలతో అతలాకుతలమైన విజయవాడ నగరంలోని 40వ డివిజన్లో ఇంటింటికీ వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీలో పాల్గొన్నారు.



ఇప్పటికే నరసరావుపేట నుండి మంచినీటి ట్యాంకర్లను పంపించిన అరవింద్ బాబు, బుధవారం తానే స్వయంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. రెండు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితుల్ని క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అనంతరం కార్యక్షేత్రంలోకి దిగారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

బియ్యం, కందిపప్పు, వంట నూనె, మంచినీళ్లు, పంచదార, టీపొడితో కూడిన కిట్లను అందించారు. గడపగడపకూ వెళ్ళి బాధితులకు అందించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ ఉదారంగా ఉంటుందన్నారు. నిలువ నీడ కూడా లేకుండా చాలా మంది పడుతున్న బాధలు చూస్తుంటే కన్నీళ్ళు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఉపద్రవం ముంచుకొచ్చినా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ప్రాణనష్టం లేకుండా చేసుకోగలిగామన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు.



## ఉపరితల ఆవర్తనం!

- కోస్తాంధ్రలో ఎల్లో అలర్ట్ జారీ

**విశాఖపట్నం, మహానాడు:**
ఉత్తరాంధ్రను, పశ్చిమ బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలో అనుకొని కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని విశాఖ వాతావరణ శాఖ బుధవారం వెల్లడించింది. రేపటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం. రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో కొన్నిచోట్ల అతి భారీ, పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, పల్నాడు, ఏలూరు, ఎన్ టి ఆర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్లు వేగంతో గాలులు వీచే అవకాశం ఉండడంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర తీరంలో మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. కాగా, గడిచిన 24 గంటలలో రాష్ట్రంలో పలు జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. గడిచిన 24 గంటలలో కైకలూరులో ఆరు సెంటిమిటర్ల వర్షపాతం నమోదు అయింది. విజయవాడలో నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.

## వరద బాధితులకు ఒక రోజు జీతం విరాళం

- రాష్ట్ర జేఏసీ నేతల వెల్లడి

**అమరావతి, మహానాడు:**
వరద పరిస్థితులు నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి సెప్టెంబర్ నెల జీతం నుంచి ఒక్కరోజు బేసిక్ పే విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినట్టు రాష్ట్ర జేఏసీ



చైర్మన్ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, సెక్రటరీ జనరల్ పి.హృదయ రాజు బుధవారం తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ యుటిఎఫ్ అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ.విద్యాసాగర్, క్యాపిటల్ సిటీ అధ్యక్షుడు నాగభూషణం, రాష్ట్ర ఎన్జీవో నాయకుడు జగదీష్, రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాసు, పిఏ ఓ ఉద్యోగుల అధ్యక్షుడు హరినాథ్ బాబు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జానీ భాష, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఏ సాంబశివరావు, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర, అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్ పాల్గొన్నారు.




**గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమాలు ప్రారంభించిన కేంద్రమాజీ మంత్రి, విజయవాడ ఎమ్మెల్యే సుజనాచౌదరి. ఈ సందర్భంగా పార్టీ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.**

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, సెప్టెంబర్ 2024



ఫిష్ వెంకట్‌కి ఆర్థిక సహాయార్థం లక్ష రూపాయలు అందించిన నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారు - చెక్కును అందించిన టి ఎఫ్ పి సి ట్రెజరర్, నిర్మాత రామసత్యనారాయణ గారు, టి ఎఫ్ పి సి సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు, దర్శకుడు కె. అజయ్ కుమార్ గారు,తెలుగు ఫిలిం ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్

## పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లను
# తొలగింపు అన్యాయం

● మాజీ మంత్రి హరీష్ రావు ఆక్షేపణ

హైదరాబాద్, మహానాడు:



రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6200 మంది పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడం అన్యాయమని మాజీ మంత్రి హరీష్ రావు ఆక్షేపించారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు మీరిచ్చే కానుక ఇదేనా రేవంత్ రెడ్డి గారు.! పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలు ను ఏకకాలంలో విధుల నుండి తొలగించడం దుర్మార్గమైన చర్య. దీన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. మూడు నెలలుగా జీతాలు చెల్లించరు, అడిగినందుకు ఉద్యోగాల నుండి తొలగిస్తారు. ఇదేనా మీ ప్రజా పాలన? ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం?

విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బతుకులను ఆగం చేశారు. మరోవైపు మీ నిర్లక్ష్య, అర్థం లేని నిర్ణయం వల్ల వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## సహాయక చర్యల్లో 1,800 మంది
# టీడీపీ శ్రేణులు నిమగ్నం

● పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి

విజయవాడ, మహానాడు:

విజయవాడలో నెలకొన్న విపత్కర పరిస్థితి దృష్ట్యా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించేందుకు 1,800 మందికి పైగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యకర్తలు, నేతలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలకు విజయవాడలోని వేర్వేరు చోట్ల సహాయ కార్యక్రమాలను అప్పగించామని, చంద్రబాబు నిరంతరం ఇస్తున్న ఆదేశాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని వివరించారు. ఎక్కడ సమస్య ఎదురవుతుంటే అక్కడ వారికి అందుబాటులో ఉండేందుకు వీరంతా పనిచేస్తున్నారన్నారు. విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, మైలవరం, గన్నవరం నియోజకవర్గాల్లో ఈ కార్యకర్తలకు వివిధ సహాయ కార్యక్రమాలను అప్పగించామని చెప్పారు.



36 వార్డులు, మండలాల్లో 1761 మంది కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, మంత్రులు వారికి అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. 9 మ్యాప్డ్ వలంటీర్ల బృందాలు, 409 మంది కార్యకర్తలతో పనిచేస్తున్నాయన్నారు. 36 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల నేతృత్వంలో 1112 మంది.. 36 బృందాలుగా క్షేత్రస్థాయి సహాయ కార్యక్రమాల్లో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 11 మంది మంత్రుల నేత్రత్వంలో 240 మంది



కార్యకర్తలు ఈ పనుల్లో నిమగ్నమై ఉన్నారని వివరించారు. వీరంతా లోకేష్ ఇస్తున్న మార్గదర్శకాలకు అనుగుణంగా కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు సహాయం...ఇంకా అందాల్సిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దృష్టిపెట్టేటట్టుగా చేస్తున్నామని చెప్పారు.

ఈ బృందాలు చాలా కష్టతరమైన పరిస్థితుల్లోనే చాలా ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి మరీ వారికి ప్రభుత్వ సహాయం అందేటట్టుగా సేవలు చేస్తున్నారని చెప్పారు. ఇది వరుసగా మూడో రోజు కొనసాగుతున్న విషయాన్ని పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే చాలా ప్రాంతాలు విద్యుత్తు పునరుద్ధరణకు నోచుకోలేని పరిస్థితుల్లోనే ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటికి అన్ని రకాల పరిస్థితులను గమనించాక విద్యుత్ సరఫరాలకు చర్యలు చేపడుతున్నారని చెప్పారు.ఇప్పటికీ చాలామందికి మూడు పూటలా భోజనం, ఇతర ఆహార పదార్థాలను అందిస్తున్నారని చెప్పారు. దాదాపు 150 మందికి పైగా గర్భిణులను ప్రత్యేకించి ఆస్పత్రికి తరలించి వారికి వైద్య సాయం అందుబాటులో ఉండేట్టుగా చూస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఈ విధులు నిర్వర్తిస్తున్న కార్యకర్తలను తెలుగుదేశంపార్టీ ప్రత్యేకంగా గుర్తుంచు కొని అధినాయకత్వానికి వారి చొరవను తెలియజేస్తుందని శ్రీనివాస్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి
# టీచర్స్ డే శుభాకాంక్షలు

హైదరాబాద్, మహానాడు:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులు అందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులది బాధ్యత చాలా గొప్పదని సీఎం అన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టడంలో, రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర అని, అలాంటి గురువులను ప్రజాప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తోందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.




# బాధితుల కోసం కదిలిన దాతలు

● కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్

విజయవాడ, మహానాడు:

మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో ముమ్మరంగా సాగుతున్న సహాయ చర్యలు. వరద బాధితులకు చేయూత నిచ్చేందుకు పెద్దఎత్తున కదిలివస్తున్న









దాతలు. మంత్రిని కలిసి రూ. 10 లక్షల చెక్కును అందజేసిన గుంటూరు లోటస్ ఇన్ ఫ్రా ప్రతినిధులు కె.వంశీ కృష్ణ, రాంబాబు, చిన్న అంకారావు, శ్రీనివాసరావు. ఏలూరుకు చెందిన ప్రవాస భారతీయులు మేకా వినయ్ బాబు, సామినేని పవన్ కుమార్ (గోళ్ళమూడి) రూ.10లక్షల విరాళం అందజేత. సిటీ కేబుల్ ఎండీ సాయి రూ.5 లక్షలు అందజేశారు. పెద్దఎత్తున స్పందిస్తున్న దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు.


### వరద తగ్గుముఖం

కృష్ణానదిలో వరద పూర్తిగా తగ్గుముఖం పట్టింది. ప్రకాశం బ్యారేజి వద్ద ప్రస్తుత ప్రవాహం 3,23,552 క్యూసెక్కులు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో రాత్రి కూడా పనులు కొనసాగించాలని ఆదేశించారు. డ్రోన్ లైవ్ లో చూస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్న లోకేష్.



### గోదావరికి భారీ వరద

గోదావరిలోకి భారీగా వరద వస్తోంది. ధవళేశ్వరం బ్యారేజి వద్ద ప్రస్తుత వరద ప్రవాహం 6,74,935 క్యూసెక్కులు. భద్రాచలం నుంచి గోదావరిలోకి వస్తున్న ప్రస్తుత ప్రవాహం 9,71,134 క్యూసెక్కులు. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి.



## పునరావాస కేంద్రాల్లో
# రగ్గులు, మంచినీటి బాటిళ్ళ పంపిణీ

● పెమ్మసాని ఫౌండేషన్ ఔదార్యం
● సమస్యలు అడిగి తెలుసుకున్న రవిశంకర్

తాడికొండ, మహానాడు:

వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూతనిస్తోంది. ఇళ్ళు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికి మేమున్నామనే భరోసా ఇస్తోంది. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెమ్మసాని రవిశంకర్ స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్ కుమార్ తో కలిసి తాడికొండ నియోజకవర్గంలో రెండు వేల మందికి రగ్గులు బుధవారం పంపిణీ చేశారు.

తొలుత వెంకటపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రానికి చేరుకున్న రవిశంకర్ అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. అక్కడ వంద మందికి రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం తాళ్లాయపాలెం ఎస్సీ కాలనీలోని పునరావాస కేంద్రంలో 400 మందికి, ఉద్దండరాయుని పాలెం బాప్టిస్టు చర్చిలోని పునరావాస కేంద్రంలో 450 మందికి, లింగాయపాలెంలో 400 మందికి, రాయపూడిలో 300 మందికి, హరిశ్చంద్రాపురంలో 300 మందికి రగ్గులు, మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు.

ఎన్నడూలేని విధంగా సెప్టెంబర్‌లో అధిక శాతం వర్షపాతం నమోదైందని, దీంతో వరద చుట్టుముట్టిందని పెమ్మసాని రవిశంకర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులతో రవిశంకర్ మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. 2-3 రోజుల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడతాయని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ చిన్న కష్టమొచ్చినా పిలుపు దూరంలో ఉంటామని, పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా చేయూతనిస్తామని భరోసా కల్పించారు.

### రూ.50 వేలు విరాళం

వరద బాధితుల సహాయార్థం పెద పరిమికి చెందిన టీడీపీ నేత కావూరి దాసు రూ.50 వేలు చెక్కు విరాళంగా అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు వరద బాధితుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విరాళం అందజేసిన దాసుకు ఈ సందర్భంగా పెమ్మసాని రవిశంకర్ అభినందనలు తెలిపారు. బాధితులకు ప్రతి ఒక్కరూ చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు మండల పార్టీ ప్రెసిడెంట్ తనెకుల వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, బెజవాడ రమేష్ తో పాటు స్థానిక మండల, గ్రామ స్థాయి టీడీపీ నేతలు కూడా పాల్గొన్నారు.

# రోజా కళ్ళు తెరిచి చూడు...

● జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టిన హితవు

గుంటూరు, మహానాడు:

ముంపు గురైన విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు విరామం లేకుండా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తుంటే కళ్ళుండి చూడలేని కబోదిలా మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శలు చేయటం సరికాదని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెరహెని క్రిస్టిన విమర్శించారు. ఈ మేరకు ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. 74 ఏళ్ళ వయసులో కూడా విరామం అనేది లేకుండా ప్రజలందరికీ సాయం అందాలని, ప్రజా జీవనం తిరిగి యథాస్థితికి చేరుకోవాలని ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రోజా ఎక్కడో కూర్చుని ముఖ్యమంత్రిని, డిప్యూటీ సీఎంను, మంత్రులను విమర్శిస్తూ ఒక వీడియో రిలీజ్ చేయటం విడ్డూరంగా ఉందన్నారు.



బాధితులకు ఏం కావాలో అందిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని, నాయకులను విమర్శించడం సరికాదని ఆమె హితవు పలికారు. సహాయక దృశ్యాలు రోజాకు కనిపించక పోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒకవేళ రోజాకు కంటిచూపు మందగించి, కళ్ళ మసకలు వచ్చాయేమోనని విమర్శించారు. ప్రకృతి విపత్తులు ఆకస్మాత్తుగాసంభవిస్తాయని, వాటిని ఎవరు ఆపలేరు అనే విషయాన్ని తెలియదా అని ప్రశ్నించారు.

ఇక జగన్మోహన్ రెడ్డికి ఏం మాట్లాడాలో తెలియక బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడ మునకకు చంద్రబాబు కారణమని పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

అసలు బుడమేరుకు గేట్లు లేవనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డికి తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టి చూడాలనుకుంటే ప్రజలు పిచ్చి వారు కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 05, సెప్టెంబర్ 2024

## దీనస్థితిలో నటుడు ఫిష్ వెంకట్

● కిడ్నీలు పాడవడం తో గాంధీ ఆస్పత్రిలో డయాలసిస్

● సాయం కోసం కన్నీళ్లు

హైదరాబాద్,

ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీల్లోనూ కామెడీ పండించే నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం దీనస్థితిలో ఉన్నారు. ఎన్నో సినిమాల్లో నటించినా వైద్యానికి డబ్బులు లేక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. కిడ్నీలు పాడవడంతో గాంధీ ఆస్పత్రిలో డయాలసిస్ చేయిస్తున్నట్లు ఆయన ఓ ఇంటర్వ్యూ లో చెప్పారు. బీపీ, షుగర్ వల్ల ఆయన కాలికి ఇన్ఫెక్షన్ అయింది. తాను ఎందరికో సాయం చేశానని, ఇప్పుడు ఖర్చులకు కూడా డబ్బులు లేవని కన్నీరు పెట్టుకున్నారు.





## 5వ తేదీన రాష్ట్రంలో కేంద్ర బృందం పర్యటన

విజయవాడ,4 సెప్టెంబరు,మహానాడు:

రాష్ట్రంలో వరద ప్రభావిత జిల్లాలైన కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు తదితర జిల్లాల్లో 5వ తేది గురువారం కేంద్ర బృందం(ఇంటర్ మినిస్టీరియల్ టీం)పర్యటించనుంది.

సంజీవ్ కుమార్ జిందాల్ కేంద్ర హెూం శాఖ అదనపు కార్యదర్శి (డియం అండ్ పియం) నేతృత్వంలో గల కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నేరుగా వరద నష్టాన్ని స్వయంగా పరిశీలించడంతో పాటు వరద బాధితులతో నేరుగా మాట్లాడనుంది. ఈ కేంద్ర బృందంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్డిడిఎంఎ) సలహాదారు (OPS&Comn) కల్నల్ కెపి.సింగ్, కేంద్ర జల సంఘం డైరెక్టర్ (CWC) సిద్ధార్థ్ మిత్రా, కేంద్ర జల సంఘం హైదరాబాదు ఎస్ఇ(కెసిసి) యం.రమేశ్ కుమార్,ఎన్డి ఎస్ఏ సదరన్ జోన్ చెన్నైకి చెందిన డైరెక్టర్ ఆర్.గిరిధర్, ఎన్డి ఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ వివియన్ ప్రసన్నలతో కూడిన కేంద్ర బృందం గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది.

## వరద బాదితులకు జిల్లా నుండి నిత్యావసర వస్తువులు

● జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి వెల్లడి

కర్నూలు,మహానాడు:

గత నాలుగు రోజుల నుండి విజయవాడలో వరదల కారణంగా జలమయమైన ప్రాంతాలలోని బాదితుల సహాయార్థము కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్వర్యంలో రెండు మూడు రోజులలో వారికి కావలసిన నిత్యావసర వస్తువుల కిట్లను అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నామని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు.

ఈ రోజు వారు జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, నాగేశ్వరరావు యాదవ్, ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

జిల్లాలోని మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మాజీ యం.యల్.ఎ.లు, మాజీ యం.పి.లు, మాజీ యం.యల్.సి.లు పార్టీలో వివిధ




హెూదాలలో ఉన్న నాయకులు వరదసహాయక కార్యక్రమాలలో పాలుపంచుకునేలా జిల్లా పార్టీ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గం నుండి 1000 వరకు కిట్లను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు.

## జాతీయ విపత్తుకు కొన్ని నియమ నిబంధనలు

● వాటికి అనుగుణంగా కేంద్ర సహాయ సహకారాలు

● బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న వారధిలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:

ఆరోగ్యశ్రీ వర్తించట్లేదని ఒక నిరు పేద కుటుంబం వచ్చారు. వారికి వెంటనే వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చెప్పారు. నందిగామ లో ఉద్యోగాలు ఇస్తామని తిరుపతి వాసుల నుంచి 48 లక్షలు తీసుకున్నారని ఒక సమస్య వచ్చింది వెంటనే సీఐ కి వివరాలు తెలియచేసి కేసు ని పరిష్కరించాలని కోరాము.ఇలా రాష్ట్రం నలుమూలల నుంచి అనేక సమస్యలు మా దృష్టికి తీసుకు వస్తున్నారు. విజయవాడ బుడమేరు వరద బాధితులకి అనేక విధాలుగా ప్రభుత్వం నుంచి, ప్రయివేట్ సంస్థలు ఇలా స్వచ్చందంగా వచ్చి సేవలు అందిస్తున్నారు, ఆర్ ఎస్ ఎస్, ఎబివిపి, బిజేవైఎం, కిసాన్ మోర్చా, మైనారిటీ మోర్చా కార్యకర్తలు సేవా కార్యక్రమాలు లో ఉన్నారు.

ప్రకాశం బ్యారేజ్ గేట్ల ని బోట్ల ఢీకొన్న ఘటన పై ప్రభుత్వం ఇన్వెస్టిగేషన్ చేస్తుంది. జాతీయ విపత్తు గా నిర్ణయించాలంటే



కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి. వాటికి అనుగుణంగా కేంద్రం నుంచి సహాయ సహకారాలు ఉంటాయి. చంద్రబాబు ఇళ్ళు నీట మునగకుండా ఉండటానికి, బుడమేరు గేట్లు తీసారని మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలు అవగాహనా రాహిత్యం.వరదల్లాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శనక్కాయల అరుణ, బిజెపి సీనియర్ నేత జూపూడి రంగ రాజు, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, వారధి కోఆర్డినేటర్ కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆటవిక పాలన

● డీజీపీ కార్యాలయంలో అడిషనల్ డీజీ మహేష్ భగవత్ కు మెమోరాండం ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కె.పి. వివేకానంద, మాధవరం కృష్ణా రావు

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందనడానికి నిన్న ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై జరిగిన దాడులే నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో ఖమ్మం లో మాపై దాడి జరిగింది. వరద బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుండటాన్ని సీఎం ఓర్చుకోలేకే ఖమ్మంలో దాడులకు రౌడీ షీటర్ల ను పురమాయించారు. ఈ దాడిని సీఎం కార్యాలయం పర్యవేక్షించింది.

దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలకు పోలీసులు అండగా నిలిచారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించిన తీరును మహేష్ భగవత్‌కు వివరించాం. దాడులకు పాల్పడ్డ వారి వివరాలు పోలీసులకు అందజేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోని



విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చాము.వెంటనే నిందితులను అరెస్టు చేయాలని కోరాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరాం. శాంతి భద్రతలు పరిరక్షించేలా వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశాము.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వమని చట్టం చేయాలి

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించేలా వారిని ప్రోత్సహించాలి. వారిని ప్రలోభాలకు, బెదిరింపులను లోను చేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడేలా చేయాలి.

అదే హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే మాత్రం వారిపై చర్యలు అంటూ హంగామా చేయాలి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వమని చట్టం చేయాలి. దేశవ్యాప్తంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కాంగ్రెస్ చేస్తున్న సర్కస్ ఫీట్లు చూస్తుంటే జాలేస్తోంది.

కాంగ్రెస్ పాలనలో మళ్లీ చీకటి రోజులు మొదలయ్యాయి. కరెంటు కోతలు, విత్తనాల కోసం క్యూలు, ఎరువుల కష్టాలు, వ్యవసాయ రుణం మాఫీ టోకెన్ల కోసం బ్యాంకుల బయట పడుకోవడం. ఇది రైతుల పరిస్థితి. ఈ చేతగాని ప్రభుత్వం 9 నెలల్లో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏ విధంగా తయారయిందో



ఈ ఫోటో చూస్తే తెలుస్తుంది! మనకి అన్నం పెట్టే రైతుకి కనీసం చేయూత అందించకపోతే ఇక ఈ ప్రభుత్వం ఉండి ప్రయోజనం ఏమిటి? 2023లో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసిన రైతులకి ఇప్పుడు ఏంటి ఈ దుస్థితి?






## ప్రజల కష్టాలు తీరుస్తున్నాం..

● హెూంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ,మహానాడు:

భవానీపురం, స్వాతి సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎంపీ కేశినేని శివనాథ్ , పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు తో కలిసి పర్యటించాను.

వరద తగ్గడంతో పారిశుధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించాం. వాటర్ ట్యాంకర్లతో రోడ్లు షాపులు ఇళ్లు శుభ్రం చేయించే పనులు పర్యవేక్షించడం జరిగింది. యుద్ధ





ప్రతిపాదికన పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించడం జరిగింది. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను విన్నాం.

వాటి పరిష్కారానికి అధికారులకు తగిన ఆదేశాలిచ్చాం.

## పనిచేస్తున్న గెస్ట్, పార్ట్‌టైం ఉద్యోగులను కొనసాగించాలి

● అంధకారంలోకి బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల గురుకుల విద్యార్థుల భవిష్యత్తు

● మాజీ మంత్రి కొప్పుల

హైదరాబాద్,మహానాడు:

గౌలిదొడ్డి గురుకులం మళ్ళీ శిథిలావస్థకు చేరుకోనున్నది. ఒకనాడు కూడా ముఖ్యమంత్రి గురుకుల పాఠశాలలో అడుగుపెట్టలేదు.తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో నిన్న దాదాపు 2000 మంది పార్ట్ టైం ఉద్యోగులు తొలగించడంపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు.



గురుకుల విద్యార్థులు కలుషిత ఆహారంతో మరణాల సంఘటన మరువకు ముందే, గురుకులాల్లో ఆర్సీవోలు గెస్ట్, పార్ట్‌టైం ఫ్యాకల్టీల ఎంపికలో అవినీతి దందా బయట పడిందని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,500-3,000 ఖాళీలు పాతవారికి అవకాశం ఇవ్వకుండా మళ్లీ కొత్తవారితో భర్తీ అంటూ ఒక్కో అభ్యర్థి నుంచి 50 వేల నుంచి లక్ష వరకు వసూళ్లు చేస్తుంటే రేవంత్ రెడ్డి సర్కారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు.

తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో నిన్న దాదాపు 2 వేల మంది పార్ట్ టైం ఉద్యోగులు తొలగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల దాదాపు రెండు లక్షల మంది ఎస్సీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు.

మొత్తంగా అన్ని సొసైటీల్లో అన్ని క్యాడర్లలో 2,500 నుంచి 3,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే వారికి చెల్లించాల్సిన 3 నెలల జీవితాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు చెల్లించాలన్నారు.

రేవంత్ రెడ్డి సర్కారు వల్ల 38 ప్రతిభా పాఠశాలలు (సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్) లు, 24 క్రీడా అకాడమీలు మ్యూజిక్ స్కూల్, సైనిక్ స్కూల్, మహిళా సైనిక్ స్కూల్ కళాశాల, న్యాయ కళాశాల 35 ఒకేషనల్ కళాశాలలో ఇవన్నీ మూతపడే ప్రమాదం ఉందని అన్నారు. ఇక గౌలిదొడ్డి గురుకులం మళ్ళీ శిథిలావస్థకు చేరుకోనున్నది. ఈ ముఖ్యమంత్రి గురుకుల పాఠశాలలో ఒకనాడు కూడా అడుగుపెట్టలేదని ఎద్దేవా చేశారు. పాఠశాల మొదలయ్యి మూడు నెలలైనా పిల్లలకు యూనిఫామ్, మాట్రీస్లు, బూట్లు నైట్ డ్రెస్ లు, ఇవ్వలేదు.

## ఉద్యోగుల సానుకూల ప్రభుత్వం మాది

● సమస్యలు వినడానికి, పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాం

● ఉద్యోగ సంఘాల నేతలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,మహానాడు:

ఉద్యోగుల పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

బుధవారం సచివాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) సభ్యులు ఉప ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన టీజీఈజేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ ఏలూరి శ్రీపివాసన రావు, తెలంగాణ జేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ సైదులు ఇతర ముఖ్యనాయకులు 39 డిమాండ్లను ఆయన ముందుంచారు.

ఉప ముఖ్యమంత్రి ముందుంచిన డిమాండ్లలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే తెప్పించుకుని అమలు, ఉద్యోగులకు 51 శాతం పిట్ మెంట్ ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఉద్యోగులకు సంబంధించిన ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలి.



ఈ కుబేర్ సిస్టమ్‌ను రద్దు చేయాలని వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగివారిన పాత స్టేషన్ కు బదిలీ చేయాలి. సీపీఎస్ ను రద్దు చేయాలి. జీఓ 317ను సమస్యలను వెంటనే పరిష్కరియాలి. ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను పునరుద్ధరించాలని కోరారు.

జేఏసీ నాయకుల డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని స్పష్టంగా చెప్పారు. సమస్యల ఆపరిష్కారానికి ఉద్యోగులతో ప్రభుత్వం ఎన్నిసార్లు అయినా చర్చించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 05, సెప్టెంబర్ 2024

# ఊపందుకున్న పారిశుద్ధ్య పనులు

**3,454 మంది కార్మికులు, 450 ఆరోగ్య సిబ్బంది నిమగ్నం**

**విజయవాడ, మహానాడు:** వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పురపాలక శాఖ వేగవంతం చేసింది. వరద నీరు తగ్గిన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలయ్యాయి. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3,454 మంది పారిశుద్ధ్య కార్మికులతో పాటు 450 మంది ప్రజారోగ్య విభాగం సిబ్బంది తలమునకలై ఉన్నారు. ఇతర మున్సిపాలిటీల నుంచి 5,889 మంది కార్మికులను విజయవాడకు రప్పించారు.




బుధవారం సాయంత్రం 4 గంటలవరకూ రోడ్లపై చెత్తను తొలగించేందుకు విధుల్లో 4498 మంది కార్మికులు పాల్గొన్నారు. 48 ఫైర్ ఇంజన్ ల ద్వారా వీధుల్లో, ఇళ్ళల్లోకి చేరిన మురుగును తొలగిస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేలా సహాయక చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. మొత్తం 149 సచివాలయాల పరిధిలో ఉన్న 32 వార్డుల్లో వరద ప్రభావం ఉంది.

## సినీ నటుడు ప్రభాస్ భారీ విరాళం



**విజయవాడ, మహానాడు:**
సినీ నటుడు ప్రభాస్ భారీ విరాళం ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు 5 కోట్ల రూపాయలు విరాళం ప్రకటించారు. వరదలకు గురైన ప్రాంతాల్లో ప్రజలకు భోజనాలు, మంచినీరు ఏర్పాటు చేశారు.



### సోనూసూద్ రూ.2 కోట్ల విరాళం

వరద బాధితులకు అండగా ఏపీకి రూ. 1 కోటి, తెలంగాణకి రూ.1 కోటి మొత్తంగా 2 కోట్ల విరాళం ఇస్తున్నట్టు రియల్ హీరో సోనూసూద్ ప్రకటించారు.

## అక్కినేని కుటుంబం, గ్రూప్ కంపెనీస్ రూ. కోటి విరాళం

**విజయవాడ, మహానాడు:**
ఏపీ, తెలంగాణలో వరద సహాయక కార్యక్రమాల కోసం చెరో యాభై లక్షల రూపాయలు.. మొత్తం రూ. కోటి సాయంగా అక్కినేని కుటుంబం, గ్రూప్ కంపెనీస్ అందించింది. ఈ సంక్షోభంలో రెండు రాష్ట్రాల ప్రజలకు అండగా నిలుస్తాం.. వరద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. ప్రజలకు తక్షణ సహాయం చేరాలని కోరుకుంటున్నాం.. బాధిత ప్రజలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని అక్కినేని కుటుంబం, గ్రూప్ కంపెనీస్ తెలిపింది.



**బాపట్ల జిల్లా రేపల్లెలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్య ప్రసాద్‌లు పర్యటించారు. మండలంలోని ముంపుగ్రామాల్లో ఒకటైన బొబ్బరలంక వాసులు సుమారు 50 కుటుంబాలు ఉంటున్న పునరావాస కేంద్రానికి వెళ్లి మంత్రులు పరిశీలించారు. వారికి అందుతున్న సహాయక చర్యలపై మంత్రులు ఇరువురు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతీ ఒక్క వరద బాధితునికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.**

## వరద బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత

**వడ్లమూడి, మహానాడు:**
చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించింది. ఈ మేరకు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ




సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆరు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరుపున వరద బాధితుల కోసం 10వేల కిచిడీ, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకెంగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఇది కష్ట సమయమని, ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన తరుణమన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. అలాగే ప్రజలందరూ మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ విరాళం రూ. కోటి విరాళం

**హైదరాబాద్, మహానాడు:**
వరద బాధితులకు మెగాస్టార్ చిరంజీవి రూ. కోటి విరాళం ప్రక టించారు. ఏపీ, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50 లక్షల చొప్పున విరాళం అందించనున్నారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.





## ఫుడ్ స్టాక్ పాయింట్‌గా మున్సిపల్ స్టేడియం

- స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆహారం సరఫరా

**విజయవాడ, మహానాడు:**
వరద బాధితుల కోసం వచ్చే ఆహారం, తదితర సరుకులు నిల్వ చేసేందుకు ఐజీఎంసీ స్టేడియాన్ని వినియోగిస్తున్నారు. ఆర్డర్ మేరకు ఇక్కడ నుంచి సరుకులను ఆయా ప్రాంతాలకు ఎప్పటికప్పుడు వాహనాల ద్వారా తరలిస్తున్నారు. కాగా, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు చిట్ట చివరి ప్రాంతంలోని చివరి వ్యక్తి వరకు ఆహారం అందించేందుకు అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ప్రతి డివిజన్, ప్రతీ వీధిలో, చిట్ట చివరి ఇంటి వరకు ఆహారం అందేలా స్పెషల్ ఆఫీసర్ వైస్ చైర్మన్, శాప్ ఎండి పి.ఎస్ గిరీషా పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

10 లక్షల ఆహార ప్యాకెట్లు, నాలుగున్నర లక్షలకుపైగా మిల్క్ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ బాటిల్స్, 25 వేలకు పైగా బిస్కెట్లతో పాటు అరటి, బత్తాయి వంటి పండ్లు పంపిణీ చేశారు. నగర పరిధిలో ప్రతి ఒక్కరికి ఆహారం అందేలా విజయవాడ నగరపాలక సిబ్బందిని, సెక్రటరీలను, వాలంటీర్ల ద్వారా ప్రతి వార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి పంపిణీ చేస్తున్నారు. ఆహార పంపిణీకి వెళ్లే వ్యాన్లలో ఆక్టోపస్, గ్రే హ్యాండ్స్ బందోబస్తు పెట్టారు.

## లక్ష మంచినీటి బాటిళ్ళ అందజేత

- ప్రతిఒక్కరూ స్పందించాలని టీడీపీ నేత మోహనకృష్ణ పిలుపు

**విజయవాడ, మహానాడు:**
విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన




నేపథ్యంలో బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్ర ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారి చేయూత అందించడంలో ముందుండే మోహనకృష్ణ... తన మన్నవ మోహన కృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష మంచినీటి బాటిళ్ళను అందజేశారు.











**విజయవాడలోని పలు ప్రాంతాల్లో వరద తగ్గడంతో పారిశుద్ధ్యం పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ నగరాల నుంచి పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు విజయవాడ చేరుకుని, విధుల్లో నిగమ్నమయ్యారు.**



## ధరల నియంత్రణపై సర్కారు దృష్టి

- మంత్రులు లోకేష్, నారాయణ సమీక్ష

**విజయవాడ, మహానాడు:**
వరద ముంపు ప్రాంతాల్లో అందుతున్న సహాయక చర్యలు, నిత్యావసర ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ముంపు ప్రాంతాల్లో తాజా పరిస్థితి, సహాయక చర్యలు అందుతున్న తీరు,ధరల నియంత్రణపై మంత్రులు అధికారులతో సమావేశమై చర్చించారు. మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అధికారులు సీఎంవో, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే బలరాముడు

**విజయవాడ, మహానాడు:**
జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధక్షుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల



బలరామకృష్ణ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు. మోకాల్లోతు నీటిలో నడిచి మరి బాధితుల వద్దకు వెళ్లి అండగా నిలుస్తున్నారు. ట్రాక్టర్, జెసిబి లతో విజయవాడలోని సింగ్ నగర్ లో గల 58, 59 డివిజన్ లలో ఎమ్మెల్యే, ఆయన అభిమానులు, కూటమి నాయకులు సహాయక చర్యలను చేపట్టారు. రాజానగరం నుంచి ఐదువేల బిర్యానీ ప్యాకెట్లు, 5 వేలకు పైగా వాటర్ బాటిల్ లను తీసుకువెళ్లి వేలాదిమందికి పంచిన ఆయన.. బుధవారం కూడా సహాయక చర్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు ప్రారంభించాలి

- ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, మహానాడు:**
కొల్లూరు మండలం వరద ప్రభావిత గ్రామాలు ఆవులవారిపాలెం, గాజుల్లాంక, పెసర్లంక గ్రామాల లో బాపట్ల కలెక్టర్ వెంకట మురళీతో కలిసి మాజీ మంత్రి





వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు బుధవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న సహాయ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వెంటనే చేయాలని, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు కంటిన్యూ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అలాగే అరవింద వారధిపై రాకపోకలకు అంతరాయంగా ఉన్న చెత్తను ప్రొక్లయినర్ సహాయంతో క్లియర్ చేసే పనులను దగ్గర ఉండి పర్యవేక్షించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 05, సెప్టెంబర్ 2024

# వరద తగ్గిన ప్రాంతాల్లో డోర్ టు డోర్ ఆహారం

- ప్రతి కుటుంబానికి ఉచితంగా నిత్యావసర సరుకులు
- మొబైల్ రైతు బజార్లతో కూరగాయలు, ఇతర సామగ్రి
- సరుకులు బ్లాక్ కానీయొద్దు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు



**విజయవాడ, మహానాడు:**
వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ వివరాలు..

- వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. ప్రతి ఇంటికి సహాయం అందించాలి
- వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాల వారికి అప్పగించాలి. ఎవరూ ముందుకు రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలి.
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి.
- వరద తగ్గినందును ఆహారం డోర్ టు డోర్ వెళ్ళే అవకాశం ఉంది.
- ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కేజీలు ఉల్లిపాయలు, 2 కేజీలు బంగాళదుంప, కేజీ చక్కెర అందించాలి.
- మొబైల్ రైతు బజార్లు ఏర్పాటు చేసి బ్లాక్ మార్కెటింగ్ లేకుండా అతి తక్కువ ధరకు కూరగాయలు విక్రయించేలా చర్యలు చేపట్టాలి.
- నష్టాన్ని వివరించి కేంద్ర సాయం కోరదాం.
- ఆహారం, నీరు, బిస్కెట్స్, పాలు, అరటిపండ్లు అన్నీ డోర్ టు డోర్ అందాలి.
- అన్ని అంబులెన్స్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టండి.
- విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం చేయాలి. శానిటేషన్ పనులు ఒక యుద్ధంలా జరగాలి.
- ప్రతి ఇంటిని క్లీన్ చేసేటప్పుడు ఇంటికి సంబంధించిన వారిని భాగస్వామ్యులను చేయండి.
- వైరల్ ఫీవర్లు, దోమల బెడద ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచండి.
- ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందించాలి.
- పంట నష్టంపై అంచనాలు నమోదు చేయండి.

**మంత్రులు, అధికారులు మాట్లాడుతూ....**

- ఈ ఉదయం 2.3 లక్షల అల్పాహారం ప్యాకెట్లు పంపించాం. 4.5 లక్షల మందికి మధ్యాహ్నం, సాయంత్రానికి భోజనం సిద్ధం చేస్తున్నాం.
- 2.5 లక్షల పాల ప్యాకెట్లు, 5 లక్షల వాటర్ బాటిళ్లతో పాటు 117 ట్యాంకర్లను పంపించాం. మరో 6 లక్షల నీళ్ల బాటిళ్లు సిద్ధంగా ఉంచాం. వాటర్ ప్యాకెట్లు 10 లక్షల తరలించాం... మరో 6 లక్షలు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం 50 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయి. వాటితో పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టాం.

# బుడమేరు ఒకటో గండి పూడ్చివేత

- పనులు పరిశీలించిన మంత్రులు లోకేష్, నిమ్మల

**విజయవాడ, మహానాడు:**
బుడమేరు ఒకటో గండిని అధికారులు విజయవంతంగా పూడ్చివేశారు. ఈ పనులను మంత్రులు నారా లోకేష్, నిమ్మల రామానాయుడు బుధవారం పరిశీలించారు. మొత్తం ఎన్ని గండ్లు





పడ్డాయి? వాటి తీవ్రత.. ఎప్పటిలోగా గండ్లు పూడ్చగలం? అని అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు మంత్రులు. గత ఐదేళ్లలో కనీస మరమ్మతుల పనులు కూడా చేయకపోవడమే గండ్లు పడడానికి ప్రధాన కారణమని అధికారులు మంత్రులకు వివరించారు. మరింత వేగవంతంగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో మంత్రులు చర్చించారు.

సమాంతరంగా అన్ని గండ్లు ఉన్నచోట్లా పనులు నిర్వహించాలని అందుకు అవసరమైన మార్గాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని నారా లోకేష్ ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సామగ్రిని యుద్ధప్రాతిపదికన తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. గంట గంటకు తాను నేరుగా సమీక్ష చేస్తానని ప్రతి గంటకు ఎంత పని జరిగిందో తనకు నివేదించాలని అధికారులను లోకేష్ కోరారు. డ్రోన్ ద్వారా జరుగుతున్న పనులను ప్రతి గంటకు పర్యవేక్షిస్తానని అధికారులకు చెప్పారు. మంత్రి రామానాయుడు గండ్లు పూడ్చి పెట్టే పనులు పూర్తి అయ్యే వరకూ క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షించనున్నారు.

# సహాయం చేయకుండా జగన్ పులివేషాలు!

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ విమర్శ



**విజయవాడ, మహానాడు:**
విజయవాడను వరదలు చుట్టుముడితే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం విజయవాడ నగరంలో తిష్ఠవేసి, ప్రతి ఒక్కరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోంది. భోజనాలు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు, మందులు అందిస్తోంది... నడుము లోతు నీళ్ళల్లో దిగి సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపడతా ఉంటే... మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తూతూ మంత్రంగా వచ్చి సెల్ఫీలు దిగి, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు సప్తగిరి బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. కనీసం ఒక్క పులిహోర ప్యాకెట్ కూడా పేదలకు పంచకుండా, ఫోటోలు కోసం పులి వేషాలు వేశారని ఆయన దుమ్మెత్తిపోశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే లండన్ పర్యటనకు వెళ్ళిన నీచమైన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. లండన్ కి ఎందుకు వెళ్తున్నారని మేం అడగటం లేదు. కానీ వరదల్లో కూడా బురద రాజకీయాలు చేయటం పైన తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామన్నారు. మరోపక్క మాజీ మంత్రి రోజా చెన్నైలో ఏసీ రూంలో కూర్చొని ప్రభుత్వం పైన విమర్శలు చేస్తోందన్నారు.

రోజాకు దమ్ముంటే విజయవాడ నగరంలోకి వచ్చి ప్రెస్ మీట్ పెట్టాలి. ఎక్కడో చెన్నైలో కూర్చొని ఉపన్యాసాలు దంచడం కాదు. గుంటూరు, విజయవాడకు వచ్చి ప్రెస్ మీట్ పెట్టే దమ్ముందా అని సూటిగా ప్రశ్నిస్తున్న. విజయవాడకు వస్తే మహిళలు తరిమికొడ తారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, పార్టీ మండల కార్యదర్శి మధు యాదవ్, రైతు కార్యదర్శి బాబు నాయుడు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



**బుధవారం ఉదయం సిద్ధార్థ వాకర్స్ క్లబ్, మొగల్రాజపురం తరపున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 5,00,000/- వరద బాధితుల సహాయనిధి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జనార్దనరావు, సెక్రటరీ కాట్రగడ్డ నాగేశ్వరరావు, సభ్యులు లక్ష్మి, శ్రీనివాస శేఖర్, నరసింహారావు పాల్గొన్నారు .**

# 'ఏలేరు' ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయండి

- ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో ఉంచండి
- కలెక్టర్, అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం



**అమరావతి, మహానాడు:**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న జల ప్రవాహంతో ఏలేరు జలాశయానికి వరద ముప్పు పొంచి ఉన్న దృష్ట్యా ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై పవన్ కల్యాణ్ జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఏలేరుకు వచ్చిన వరద నీరు, బుధవారం సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏలేరు రిజర్వాయర్ కి 20.2 టీఎంసీల నీరు చేరుకుందని, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని తెలిపారు. బుధవారం సాయంత్రం 500 క్యూసెక్కుల నీరు విడిచిపెడతామని చెప్పారు. పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల వైపు నీరు మళ్ళుతుందన్నారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు ప్రాంత ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలి. జగనన్న కాలనీ ఇప్పటికే ముంపులో ఉన్నందున అక్కడివారికి నిత్యావసరాలు అందించాలి. ఈబీసీ కాలనీ, సూరంపేట రైల్వే స్టేషన్ ఏరియా, సీతానగరం, లక్ష్మణపురం, మల్లవరం, ఎ.విజయనగరం, ఏకే మల్లవరం గ్రామాలవారిని అప్రమత్తం చేయండి. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, మంచినీరు, ఔషధాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలి. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకొని రైతాంగానికి, ప్రజలకి ధైర్యం చెప్పాలి అని అన్నారు.







# సీఎం సహాయ నిధికి భారీ విరాళాలు

- చెక్కులు, నగదు అందజేసిన ప్రముఖులు, సంస్థలు,
- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు





**విజయవాడ, మహానాడు:**
వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు అనేక మంది వ్యక్తులు, సంస్థలు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందించారు.

- బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు రూ.1 కోటి
- సినీ నిర్మాత అశ్వనీదత్ రూ.25 లక్షలు
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూ.25 లక్షలు (ఆంధ్రప్రదేశ్)
- సిద్ధార్థ వాకర్స్ క్లబ్ రూ.5 లక్షలు (విజయవాడ)
- టీడీపీ మహిళా నాయకురాలు రాయపాటి శైలజ రూ.5 లక్షలు (గుంటూరు)
- డాక్టర్ ఐ.నలినీ ప్రసాద్ రూ.1 లక్ష (విజయవాడ)
- పొట్లూరి విజయ్ కుమార్ రూ.1 లక్ష (విజయవాడ)
- అల్లూరి అచ్యుతరామరాజు రూ.1 లక్ష (కైకలూరు)
- వల్లభనేని రవి రూ.1 లక్ష విరాళం అందించారు.

ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తమవంతు సాయం అందించామని దాతలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ముందుకొచ్చి తమ దాతృత్వాన్ని చాటుకొని విరాళాలు అందించినందుకు దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపి, అభినందించారు.







# ఏపీ కష్టాలు మోడీకి కనిపించడం లేదు

- ఏపీసీసీ చీఫ్ షర్మిల విమర్శ



**విజయవాడ, మహానాడు:**
భారీ వర్షాలతో ఆంధ్రా అతలాకుతలమైందని, వరదలు ముంచెత్తాయని, అపార నష్టం సంభవించినా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించడం లేదని ఏపీసీసీ చీఫ్ షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. ఆమె ఇంకా ఏమన్నారంటే... కొంప కొల్లేరు అయ్యింది..బెజవాడ బుడమేరు అయింది. చాలా నష్టం జరిగింది. వరదల్లో ఇప్పటికీ 35 మంది చనిపోయారు. 35 వేల ఇండ్లు నష్టపోయాయి. 5లక్షల మంది నష్టపోయారు.

ఇది ఘోర విపత్తు. ఇంత భారీ ఎత్తున విపత్తు సంభవిస్తే మోడీ కనీసం స్పందించలేదు. విజయవాడ వరదలు కేంద్రానికి కనిపించడం లేదు. ఇక్కడ ఎంపీల మద్దతుతో ప్రధాని అయ్యననే సంగతి మరిచారు. మోడీని మనం నెత్తిన పెట్టుకుంటే.. మళ్ళీ మళ్ళీ మోసం చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర విపత్తును మీరు పరిగణనలోకి తీసుకోండి. ఇది జాతీయ విపత్తు గా పరిగణించండి.

నష్టపోయిన ప్రతి ఇంటికి కనీసం లక్ష సహాయం చేయండి. వస్తువులు నష్టపోయిన వాళ్లకు 50 వేలు అయినా ఇవ్వండి. ప్రాణాలు పోయినా కుటుంబాలకు కనీసం 25 లక్షలు ఇవ్వండి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు ఇవ్వండి. పరిహారం వెంటనే ప్రకటించండి. చంద్రబాబు చేస్తున్న సహాయక చర్యలు సంతోషం. కానీ సహాయక చర్యలు గ్రౌండ్ లెవల్ కి చేరడం లేదు. విజయవాడ వరదలకు బుడమేరు కారణం.

2005 లో ఇలాంటి వరదలు వస్తే వైఎస్ఆర్ ఇక్కడకు వచ్చారు. బుడమేరు వరదలు రాకుండా సమస్య పరిష్కారం చేయాలని చూశారు. బుడమేరు డైవర్షన్ స్కీం కి రూపకల్పన చేశారు. బుడమేరు కాలువలు మొత్తం మూసుకు పోయాయి. నేచురల్ ఫ్లో అడ్డుకొనే విధంగా అక్రమ నిర్మాణాలు వెలిశాయి. బుడమేరు డైవర్షన్ స్కీం లో వాటర్ సిటి లోకి రాకుండా నేరుగా కృష్ణాలో కలపాలని అనుకున్నారు. ఆపరేషన్ కొల్లేరు ను క్లియర్ చేశారు. పోలవరం రైట్ కెనాల్ కి కొంత వరద కలిపారు. డైవర్షన్ స్కీం కి విద్యుత్ కేంద్రం చేయబట్టి కుదరలేదు. అయినా ఆరోజుల్లో బుడమేరు కట్టలు బలోపేతం చేశారు. కానీ గత 10 ఏళ్లలో ఆక్రమణలు జరిగాయి. తెలంగాణలో హైడ్రా మాదిరిగా బుడమేరు ఆక్రమణలు తొలగించండి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 05, సెప్టెంబర్ 2024

# కడుపేద జగన్ విరాళం కోటి!

(మొదటిపేజీ తరువాయి..)

తల పట్టుకుందట.

నిజానికి జగనన్న పార్టీ పెట్టినప్పటినుంచి, ఇంత పెద్ద సాహసం చేసిన దాఖలాలు లేవు. అందుకే ఇలాంటి కొత్త అలవాటు చూసి జగనేయులు సైతం హాశ్చర్యపోతున్నారట. వ్యాపారస్థుడైన 'అన్నయ్య సంగతి' బాగా తెలిసిన వైకాపేయులు కూడా, జగన్‌సారు చేసిన సాహసం విని ఓసారి తమ చేతిని తామే గిల్లుకుంటున్నారట.

పోనీలెద్దురూ.. తినడానికి సైతం లేక నానా కష్టాలు పడుతూ, స్పెషల్‌ఫ్లైట్లలో వెళ్లిన అన్నియ్య దంపతులు ఇప్పుడు ఆర్డినరీ క్లాసులో జర్నీ చేస్తున్నారు. పదికిలోమీటర్ల దూరానికే హెలికాప్టర్‌లో తిరిగిన అన్నియ్య, ఇప్పుడు కారులో తిరుగు



తున్నారు. బెంగళూరు మంత్రి నివాస్, హైదరాబాద్ లోటస్ పాండ్, తాడేపల్లి ప్యాలెస్‌కు కరెంటు బిల్లులు, వాటరు బిల్లులూ, చివరాఖరకు ఇల్లు ఊడ్చే స్వీపర్లకూ జీతాలివ్వలేని దుస్థితి. ఏ రోజు బియ్యం ఆరోజు తెచ్చుకునే దయనీయ పరిస్థితిలో ఉన్న జగనన్న నుంచి కోటిరూపాయలకు మించి ఆశించడం అత్యాశనే కాదు. దురాశన్నర!

ఆ టీడీపీ మహిళా నేత అన్నాబత్తుని జయలక్ష్మి.. ఏకంగా 'లక్షకోట్లు సంపాదించిన జగన్ జనం కోసం ఓ వందకోట్లు ఇవ్వలేరా'? అని ప్రశ్నిస్తే, విని తట్టుకునేంత గట్టి గుండె మా పులివెందులబిడ్డడిది కాదన్నది వైకాపేయుల విప్పిన రహస్యం.

మరి సిద్దూ జొన్నలగడ్డ, విష్వక్‌సేన్, వెంకట్ అట్లూరి 10 లక్షలు, అనన్య నాగళ్ల రెండున్నర లక్షలు ప్రకటించారు. వాళ్లంతా చోటా మోటా యాక్టర్లు కదా అని లా పాయింటు తీసేవాళ్లూ లేకపోలేదు. అయితే.. ' మన దగర్గఉన్నాయని ఇచ్చేస్తారా ఏందప్పా? 'లెక్క' చూసుకోవద్దా? 'దుడ్డు' ఉన్నాయికదాని దొడ్డ మనసుతో ఇస్తూ పోతే, మనది రాజకీయ పార్టీనా? మదర్‌థెరిసా మిషనా ఏంది సామీ' అన్నది ఓ పులివెందుల బిడ్డ చెప్పిన 'లెక్క'సూత్రం. కాసేపు అదే నిజమనుకుంటే.. మరికొన్ని దశాబ్దాల నుంచి చంద్రబాబునాయుడు టీడీపీ- ఎన్టీఆర్ ట్రస్టు నుంచి కోట్లాదిరూపాయలు బాధితులకు విరాళంగా ఇస్తున్నారు కదా? ఉమ్మడి రాష్ట్రంలో వరదలు, తుపాన్లు వచ్చినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు- టీడీపీ నుంచి నిత్యావసర వస్తువులు, వంటసామాన్లను వందల లారీలలో పంపించారు కదా? బాధితులకు కోట్ల రూపాయల ఆర్థిక సాయం ఇస్తున్నారు కదా? పేద పిల్లలను ఎన్టీఆర్ స్కూల్-కాలేజీలో ఉచితంగానే చదివిస్తున్నారు కదా?

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో పేదలకు ఫ్రీగానే వైద్య చికిత్స చేస్తున్నారు కదా? రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్లడ్‌బ్యాంకులు పెట్టి రక్తదానం చేస్తున్నారు కదా? విపత్తు సమయాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు-ఎంపీలు తమ నెలజీతం ఇస్తున్నారు కదా? మంగళగిరిలో మహిళల స్వయంసహాయక బృందాలకు కుట్టుమిషన్లు, చేనేత మరమగ్గాలు ఉచితంగానే ఇస్తున్నారు కదా? మరి మన జగనన్న కూడా ఆ పనులు ఎందుకు చేయరు? సంపాదించిన డబ్బును అలా సమాజ హితం కోసం కొంత ఖర్చు చేయవచ్చు కదా?అలా చేస్తే మన పేరూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది కదా అన్నది, వైకాపా జగనేయుల వాదన లాంటి సందేహస్తుల సూచన. అది విని, పులివెందుల పులిబిడ్డలు వారివైపు అమాయకంగా ఓ లుక్కేసి.. 'మొన్న ఐదేళ్లు జగనన్న సంపాదించిన పేరు చాలన్నా. అది వెయ్యేళ్ల చరిత్రపెట్టు. అది చాలక ఇంకా దుడ్డు పంచుకుంటూ పోతామా ఏందప్పా' అన్నది అంతఃపుర ఆన్సరట!

కాబట్టి.. ప్లీజ్.. కోటి రూపాయలు మాత్రమే ఇచ్చారని మా అన్నియ్యను చులకనగా చూడకండి. పిసినారి అని ట్రోల్ చేయకండి. ఎంతిచ్చామన్న 'లెక్క' కాదు. అసలిచ్చామా? లేదా అన్నదే పాయింటు. 'మాకూ మంచిరోజులొస్తాయ్. అప్పుడు మేమూ ఇంకో రెండు కోట్లు ఇస్తంలే'నన్నా అన్నది జగనేయుల జవాబు.

# లండన్ పర్యటన వెనుక నీ ఉద్దేశం ఏంటి జగన్ రెడ్డి?



- వరదలతో ప్రజలు ఇబందులు పడుతుంటే లండన్ ఎందుకు?
- బ్లాక్ మనీ అంతా వైట్ చేసుకునేందుకేనా?
- ఏ కారణంతో వెళ్తున్నావో ప్రజలకు చెప్పాలి
- నీ పేటీఎం బ్యాచ్‌తో పిచ్చి ప్రేలాపనలు పేలితే ఊరుకోం
- లండన్‌లో అక్రమ ఆస్తులు ఉన్నట్టు సీబీఐ ఆనాడే గుర్తించింది
- లండన్‌లో దీవులు కొనుగోలు చేసినట్టు ప్రజలు చెబుతున్నారు
- మా నాయకుడు ఎప్పుడూ క్షేత్రస్థాయిలోనే ఉన్నారు
- 5 నిమిషాలు షో చేచేశావ్...
- అమరావతి, ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేశావ్
- నీకు గుణపాఠం తప్పదు
- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

**మంగళగిరి, మహానాడు:** వరద బాధితుల కోసం 74 ఏళ్ళ వయస్సులో జేసీబీ ఎక్కి ప్రజల కోసం చంద్రబాబు నాయుడు తపిస్తూ... వారి కన్నీళు తుడుస్తుంటే.... ప్రజలు కష్టాల్లో ఉన్నా పట్టించుకోకుండా జగన్ రెడ్డి లండన్ ఎందుకు వెళ్తున్నారు? దోచుకున్నది దాచుకోవడానికా? లండన్ లో ఆస్తులు పెంచుకోవడానికా? నీరో చక్రవర్తికి వారసుడిలా మొసలికన్నీరు కార్చి.. ఐదు నిమిషాలు షో చేసి వెంటనే లండన్ ఎందుకు వెళ్తున్నట్టు...? ఇదివరకే లండన్ లో జగన్ కు ఆస్తులు ఉన్నట్టు సీబీఐ గుర్తించింది.. మరోవైపు లండన్ లో జగన్ రెడ్డి దీవులను కొన్నారని జనం అంటున్నారు. అది నిజమేనా? నిజంగా ప్రజల కష్టాల పట్ల చిత్తశుద్ధి ఉంటే బాధితుల కోసం పనిచేయకుండా జగన్ లండన్ పోవాల్సిన పని ఏంటి..? దానికి ఆయనే సమాధానం చెప్పాలి అని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన బుధవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంకా... ఆయన ఏమన్నారంటే... మంత్రులను, నేతలను పరుగులు పెట్టిస్తూ ప్రజలకోసం చంద్రబాబు కునుకులేకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్ నుండి పర్యవేక్షిస్తూ.. బస్సులో ఉంటూ బాధితులను ఆదుకుంటున్నారు.

నడిచి వెళ్లలేనిచోట్ల జేసీబీ మీద ప్రయాణిస్తూ.. ప్రజలకు మంచినీళ్లు, ఆహారం, అందిస్తూ ఆదుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్ రెడ్డి బాధ్యతగల వ్యక్తి గా ప్రవర్తించకపోగా ప్రభుత్వంపై బురదచల్లడం సిగ్గుచేటు. నిజంగా జగన్ కు చిత్తశుద్ధి ఉంటే ముందే బాధితుల కోసం ఎందుకు రాలేదు ? ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరిస్తే... ప్రతిపక్ష హోదా కోసం కోర్టు మెట్లు ఎక్కిన జగన్... ఏ కారణాలతో పదే పదే లండన్ వెళ్తున్నారు?

ఇక్కడ సంపాదించిన బ్లాక్ మనీని అక్క వైట్ చేసుకునేందుకని ప్రజలు అనుకుంటున్నారు. అదే నిజమా? అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక ఫ్లైట్లలో తిరిగి ప్రజల సొమ్ములను దిగమింగారు. ప్రజలు వరద నీటిలో ఇబ్బందుల్లో ఉంటే నాడు ఏరియల్ సర్వేలతో హెలికాప్టర్లలో తిరిగిన జగన్.. అసలు రాకుంటే ప్రజలు ఏమనుకుంటారోనని నిన్న గత్యంతరం లేక ఒక అరగంట బాధితుల వద్దకు వచ్చారు. జగన్ చరిత్రలో ఏనాడు వరద బాధిత ప్రజల కోసం శ్రమించిన దాఖలాలు లేవు. ప్రజల కోసం కష్టపడే మా నాయకుల మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి. పేటియం బ్యాచ్ తో చేసే అసత్య ప్రచారాలు జగన్ మానుకోవాలి. మా నాయకుడు ఎప్పుడూ.. క్షేత్ర స్థాయిలో తిరిగి ప్రజలకు రైతులకు అండగా ఉన్నారు.

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల మధ్య ఉన్న వ్యక్తి చంద్రబాబు. ప్రజలకు ధైర్యం కల్పించిన వ్యక్తి చంద్రబాబు. ప్రజలను ఆదుకునే అలవాటు వైసీపీ నేతలకు లేదు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలి కాని ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? ప్రజలు ఇంత కష్టాల్లో ఉంటే జగన్ లండన్ ఎందుకు వెళ్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఎక్కడ గేట్లు ఉన్నయో.. ఎక్కడ గేట్లు లేవో కూడా తెలియని అజ్ఞానంతో ఉన్న వ్యక్తి గత ఐదేళ్లు పరిపాలించారు.

బుడమేరును వెడల్పు చేసేదుకు మా ప్రభుత్వంలో టెండర్లు పిలిస్తే.. దాన్ని అడ్డుకొని బుడమేరును పిల్లకాలువ చేసి బుడమేరుకు గండ్లు పెట్టిన చరిత్ర జగన్ దే. విజయవాడ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయంటే దానికి కారణం జగన్ అజ్ఞాన పాలన వలనే. ఇకనైనా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి. నేడు అనుభవజ్ఞుడైన నాయుడు మమ్మల్ని నడిపిస్తున్నారు. నేడు లక్షాలాది మందికి ఆహారం అందిస్తున్నాం. మా చిత్తశుద్ధిని గమనించాలి. ఒక్కసారి అంటే ప్రజలు నమ్మి గతంలో వైసీపీ నేతలకు అధికారం ఇచ్చారు. వైసీపీ అరాచక పాలన చూసి వారిని శాశ్వతంగా తరిమికొట్టారు. చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తులు ప్రజలకు అండగా ఉండాలి. జగన్ రెడ్డి ధనదాహం అంతా ఇంతా కాదు. ఇసుక, లిక్కర్ ప్రతిదానిలో మోసమే. తన లక్ష్యం ఒక్కటే తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపాదించిన లక్షలాది కోట్లు, తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపాదించిన అక్రమ సొమ్ములను వైట్ చేసుకోవడానికే లండన్ వెళ్తున్నారు. ప్రజలు రోదిస్తున్నా.. నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తే... నేడు చిక్కని చిరునవ్వులతో జగన్ రెడ్డి లండన్ వెళ్తున్నారు.

గతంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు పోతే ఆయన, తన మంత్రులు నవ్వులతో సెల్ఫీలు తీసుకున్నారంటే.. వాళ్లను ఏమనుకోవాలి.. వెకిలినవ్వుల జగన్ ఆయన చేష్టలను ప్రజలు అర్థం చేసుకోవాలి. వీలైనంతవరకు ప్రజల ప్రాణాలను కాపాడేందుకే మా ముఖ్యమంత్రి, మా ప్రభుత్వం కృషి చేసింది. అమరావతిలో ఒక్క చుక్క నీరు లేదు. వైసీపీ నేలకు దమ్ముంటే రండి వెళ్ళి చూద్దాం. వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.





(మార్తి సుబ్రహ్మణ్యం)

మీడియాను నిషేధించే రోగం ఒక్క తెలుగు రాష్ట్రాలకే కాదు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికీ పాకింది. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న టీవీ9, ఏబీపీ ఆనంద, రిపబ్లిక్ చానెళ్లను బహిష్కరిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ మూడు చానెళ్ల యజమానులపై దర్యాప్తులు, ఈడీ కేసులు, ఢిల్లీ జమిందార్లను సంతోషపెట్టాల్సిన అవసరాన్ని గుర్తించామని ఆ ప్రకటనలో పేర్కొంది. ఏబీపీ ఆనంద చర్చలో టీఎంసీ ఎంపీ కాకోలి ఘోష్, బీజేపీ ఎమ్మెల్యే అగ్నిమిత్రపాల్ గొడవ పెట్టుకున్న నేపథ్యంలో.. టీఎంసీ ఈ నిషేధ నిర్ణయాన్ని ప్రకటించింది.

నిజానికి ఈ మీడియా నిషేధాల రోగం ఇప్పటిదాకా ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాలకే పరిమితమన్న భావన ఉండేది. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌ను నిషేధించారు. తన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే పత్రికలు, చానెళ్లలకు దారుణమైన లక్ష్మణరేఖ గీశారు. తనకు వ్యతిరేకంగా రాసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేది లేదని, వ్యతిరేక మీడియాను పదడుగుల లోతున పాతరేస్తానని, నిర్భయంగా వేదికపైనే ప్రకటించారు. తన సొంత టీన్యూస్, నమస్తే తెలంగాణ పత్రికకే ఎక్కువ ప్రకటనలు విడుదల చేసేవారు.

ఏపీలో నాటి సీఎం జగన్ సైతం తన గురువు కేసీఆర్ దారిలోనే నడిచారు. తనకు వ్యతిరేకంగా వ్యవహరించే ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, ఈటీవీ, టీవీ 5పై నిషేధం విధించారు. జగన్ సర్కారు కొన్నేళ్లు ఈనాడుకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ, వాటికి బిల్లులు విడుదల చేయలేదు. దానితో విసిగిపోయిన ఈనాడు.. తనకు ప్రభుత్వ ప్రకటనలు అవసరం లేదని లేఖ రాసి, నేరుగా జగన్ సర్కారుపై యుద్ధం ప్రకటించింది. ఆ ఐదేళ్ల కాలంలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్‌కు నయాపైసా ప్రకటనలు ఇవ్వలేదు. ఫలితంగా ఆ సంస్థ ఆర్థికంగా చాలా నష్టపోయింది. అయితే తన సొంత మీడియా



సాక్షి పత్రిక-చానెల్‌కు మాత్రం వందల కోట్ల రూపాయల ప్రకటనలిచ్చింది. విచిత్రంగా జగన్ జమానాలో సాక్షికి చేతికి ఎముక లేకుండా ప్రకటనలు ఇచ్చిన నాటి కమిషనర్‌ను విడిచిపెట్టిన కూటమి సర్కారు.. ఆయన ఆదేశాలు పాటించిన మహిళా జాయింట్ డైరక్టర్ కస్తూరిని మాత్రం జీఏడీలో రిపోర్టు చేయమనడం ఆశ్చర్యం. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారన్నది ఆమెపై ఒక ఆరోపణ. అది నిజమే అయితే.. అసలు అదే వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పార్థసారధి, సమాచారశాఖ మంత్రిగా ఉండటం మరో విచిత్రం.

నాటి కమిషనర్‌ను తిరిగి రాష్ట్రానికి తెప్పిస్తామని సమాచారశాఖ మంత్రి పార్థసారధి అసెంబ్లీలో చెప్పినప్పటికీ, కమిషనర్ తిరిగి తన మాతృసంస్థ పీఐబీలో రిపోర్టు చేసి, ప్రస్తుతం కోల్‌కతాలో ఈస్ట్‌జోన్ డైరక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు.. ఆయన రిలీవ్ అంశంపై క్యాట్‌కు వెళ్లిన నేపథ్యంలో, తీర్పు ఆయనకు అనుకూలంగా రావడంతో, ఇక ఆయనను ఏపీకి పిలిపించే అవకాశం లేదు.

నిజానికి ఆయన ఎన్నికలకు ముందు.. తనకు మరో రెండేళు ఏపీలో డెప్యుటేషన్ పొడిగించాలని కోరినప్పటికీ, మాతృశాఖ అంగీకరించలేదు. అయితే విచిత్రంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎస్.. కొత్త ప్రభుత్వ పదవీ స్వీకారం ఉన్నందున, సమర్థుడైన ఆయన సేవలు అవసరం కాబట్టి, కమిషనర్‌ను వెనక్కి పంపించాలని స్వయంగా మూడు లేఖలు రాయడం మరో విశేషం.

ఈ క్రమంలో గత ఐదేళ్లు సాక్షికి ప్రకటనల వరద పారించి, టీడీపీ అనుకూల మీడియాకు ప్రకటనలివ్వని నాటి కమిషనర్, ఇప్పుడు ఎంచక్కా కోల్‌కతాలో ఉద్యోగం చేసుకుంటుండగా, ఆయన ఆదేశాలు పాటించిన జాయింట్ డైరక్టర్‌ను మాత్రం జీఏడీకి అటాచ్ చేయడమే వింత.

జాయింట్ డైరక్టర్లుగా ఎవరున్నా కమిషనర్ ఆదేశాలు పాటించడం అనివార్యం. సహజంగా జెడిలకు పనివిభజన కమిషనర్ ఆదేశాల మేరకే జరుగుతుంది. ఏయే విభాగాలు వారికి అప్పగించాలన్నది కమిషనర్ విచక్షణాధికారమే. ఒకవేళ వారి విభాగాల్లో అవినీతి జరిగితే అందుకు జెడిలతోపాటు, కమిషనరు కూడా బాధ్యులవుతారు. ఎందుకంటే కమిషనర్ల ఆదేశాలు లేకుండా జెడిలు సొంత నిర్ణయం తీసుకోవడం కుదరదు కాబట్టి.

ఒకవేళ విజిలెన్స్ అధికారులు పాత కమిషనర్‌ను విచారణకు పిలిపించినా.. తాను సీఎం ఆదేశాల మేరకే పనిచేశానని చెప్పడం సహజం. మరి అప్పుడు విజిలెన్స్ అధికారులు నాటి సీఎం జగన్‌ను విచారిస్తారా? అన్నదే ప్రశ్న. ఇప్పుడు వేటు పడిన మహిళా అధికారి సైతం.. అదే తరహాలో కమిషనర్ ఆదేశాలు పాటించానే తప్ప, తాను ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోలేదని చెబితే.. అప్పుడు విజిలెన్స్ ఎవరిపై చర్యలు తీసుకుంటుందన్నది మరో ఆసక్తికరమైన ప్రశ్న. అధికార వ్యవస్థ అనేది సమిష్టి బాధ్యతే అయినప్పటికీ, అధికారికంగా పైనుంచి వచ్చే ఆదేశాల మేరకే నడుస్తుంటుందన్న విషయం, ప్రభుత్వానికి తెలియకపోవడమే వింత.

ఏ ప్రభుత్వం వచ్చినా అధికారులు పైవారి ఆదేశాలు అమలుచేయాల్సిందే. అలా అమలుచేసిన వారే ఆ స్థానాల్లో ఉంటారన్నది బహిరంగ రహస్యం. ఇప్పుడు వెయిటి ంగ్‌లో ఉన్న 16మంది ఐపిఎస్, మరికొందరు ఐఏఎస్ అధికారులే నిదర్శనం.

నిజానికి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, సమాచార శాఖ కమిషనర్లు ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాల్సిందే. పాలకులు ఏ మీడియాకు ప్రకటనలు ఇవ్వాలని సూచిస్తే, వాటికి మాత్రమే ఇవ్వడం అనివార్యం. ఆ మేరకు కమిషనర్ ఆదేశాలను డిడి నుంచి డిపిఆర్ఓ వరకూ అమలు చేసి తీరాల్సిందే.






కాకపోతే అవుట్‌డోర్, హోర్డింగ్స్, చిన్నపత్రికలకు ప్రకటనల విడుదలలో ఉన్న వెసులుబాటును వారు వినియోగించుకుంటారంతే. అంతకుమించి ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోలేరు. ఏ రాష్ట్రంలోనయినా జరిగేది ఇదే. అంటే ఏదైనా కమిషనర్ ఆదేశాలు, అనుమతి లేకుండా సమాచారశాఖలో పుల్ల కూడా 'అధికారికంగా' కదలదు.

కానీ ఏపీలో మాత్రం ఆదేశాలిచ్చిన కమిషనర్‌ను విడిచిపెట్టి, ఆయన ఆదేశాలు అమలుచేసిన మహిళా అధికారిపై వేటు వేయడమే ఆశ్చర్యం. అదే పద్ధతి ప్రాతిపదిక అయితే,



సమాచారశాఖలో కమినషర్ నుంచి- ఫైళ్లపై సంతకాలు చేసిన ఏ ఒక్క అధికారి కూడా మిగిలే అవకాశం ఉండదు. అందరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అనివార్యమవుతుంది.

అయితే ఏడాదిన్నర పాటు ప్రింట్‌మీడియా ప్రకటనల వ్యవహారం పర్యవేక్షించిన ఆమెను, జీఏడీలో రిపోర్టు చేయమని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ.. ఆ సమాచారాన్ని ఆర్థికశాఖ, సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లకుండా మంత్రి స్థాయిలోనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సహజంగా జెడి స్థాయి అధికారిని జీఏడీలో రిపోర్టు చేయమని ఆదేశాలిచ్చిన తర్వాత, దానిని ఫైనాన్స్, సీఎంఓకు పంపించాలి.

అందుకు భిన్నంగా ఈ నిర్ణయం మంత్రి స్థాయిలోనే జరగడం విచిత్రమని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇటీవల విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకోవడం విచిత్రం. ఇదిలా ఉండగా ఒక సామాజికవర్గానికి చెందిన మీడియా ప్రతినిధులే, ఈ వ్యవహారంలో క్రియాశీల పాత్ర పోషించారన్న ప్రచారం జరుగుతోంది.

ఇప్పుడు అధికారం మారిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సాక్షికి ప్రకటనలు నిలిపివేసింది. అంతకుముందు నుంచే టీడీపీ సాక్షిని నిషేధించింది. ఇప్పుడు ఆ జాబితాలో.. గత ఐదేళ్లు తనకు వ్యతిరేకంగా వ్యవహరించిన టీవీ9, ఎన్ టీవీ, 10 టీవీపై టీడీపీ నిషేధం విధించింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో చివరి ఏడాది మినహా, అంతకుముందు నాలుగేళ్లు సాక్షికి ప్రకటనలు నిలిపివేసింది. ఈనాడు-ఆంధ్రజ్యోతికి సింహభాగం బడ్జెట్ కేటాయించింది.

ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో.. అసెంబ్లీ లైవ్ టెలికాస్ట్‌ను తొలుత ఈటీవీకి ఇవ్వగా, ఆ తర్వాత ఏబీఎన్‌కి కేటాయించింది. జగన్ ఐదేళ్ల జమానాలో ఆయన అనుకూల ధాత్రి మీడియాకు ఆ బాధ్యత ఇవ్వగా, ఇప్పుడు టీడీపీ సర్కారు మళ్లీ ఏబీఎన్‌కు అప్పగించింది.

ఇలా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, వారి అనుకూల మీడియాకు పెద్దపీట వేస్తుండటం ఒక సంప్రదాయంగా మారింది. అయితే కొత్తగా ఇప్పుడు 'బలిపశువుల' వ్యవస్థ మొదలవడమే విచారం. ఇక్కడ జెడిలు, డిడిలు, డీపీఆర్ఓలు ఎవరన్నది పక్కనపెడితే.. పైవారి ఆదేశాలు పాటించిన కింది స్థాయి అధికారులు బలవడమే విచారకరం. ఇది ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.

అసలు పాలకులు మీడియాపై లక్ష్మణరేఖ గీసిన సంప్రదాయం, వైఎస్ జమానా నుంచే మొదలయింది. ఈనాడు-ఆంధ్రజ్యోతి నుద్దేశించి ఆయన 'ఆరెండు పత్రికలు' అంటూ వ్యాఖ్యానించేవారు. వైఎస్ సీఎం అయిన తర్వాత ఆంధ్రజ్యోతికి ప్రకటనలు నిలిపివేయగా, ఆ సంస్థ కోర్టుకు వెళ్లింది.

12

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 05, సెప్టెంబర్ 2024

## అక్టోబర్ 4న ‘రోటి కపడా రొమాన్స్’



‘హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్’ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం ‘రోటి కపడా రొమాన్స్’. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ‘నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది’ అన్నారు.





## ‘శ్లోక’ ఫస్ట్‌లుక్

ప్రముఖ రచయిత, దర్శకుడు జనార్ధనమహర్షి స్వీయ దర్శకత్వంలో సర్వేజనాఃసుఖినోభవంతు ఫిలింస్ పతాకంపై జనార్ధన మహర్షి కుమార్తెలు శ్రావణి, శర్వాణిలు నిర్మాతలుగా తెరకెక్కుతున్న సంస్కృత చిత్రం ‘శ్లోక’. హీరోయిన్ రాగిణి ద్వివేది ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రమిది.

రుద్రభూమిలోకి (స్మశానంలోకి) వెళ్ళి ప్రకృతి ఆకృతితో మాట్లాడుతూ ఉండే ప్రత్యేకమైన యువతి పాత్రలో ‘శ్లోక’ చిత్రంలో కనిపించనున్నారు రాగిణి. సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని సంస్కృత టీచర్స్‌కి అంకితమిస్తున్నాం అన్నారు చిత్ర దర్శకులు మహర్షి. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జనార్ధనమహర్షి మాట్లాడుతూ– ‘ఇప్పటివరకు సినిమాలోని కీలకమైన రుద్రభూమి సన్నివేశాలను బెంగుళూరు, మైసూర్‌లో జరిగిన షెడ్యూల్స్‌లో తెరకెక్కించాం. రాగిణితో పాటు కీలకమైన అనేక సన్నివేశాలను దేశంలోనే పురాతనమైన అనేక స్మశానాలలో షూటింగ్ జరుపుకోవటం జరిగింది.

ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఈ స్మశానలలో షూటింగ్ చేయటం జరిగింది. ఈ స్మశానాల ప్రత్యేకత ఏంటో సినిమా చూస్తేనే తెలుస్తుంది. సంస్కృతంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనేక భారతీయ భాషల్లో డబ్బింగ్ చేయటం జరుగుతుంది. ఒక సంస్కృత విద్యార్థిగా సినిమాని సంస్కృతంలో తీస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. భారతీయుల గొప్పతనానికి ప్రతీకైన సంస్కృత భాషని మరింత ప్రపంచ ప్రసిద్ధం చేయాలన్నది మా వంతుగా నా లక్ష్యం. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి చిత్రాలు సంస్కృతంలో తీస్తాను” అన్నారు.

## The GOAT లో నన్ను నేను రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశాను : మీనాక్షి చౌదరి

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ The GOAT . మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. The GOAT సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**విజయ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

విజయ్ గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. విజయ్ గారు పాలిటిక్స్ కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అమేజింగ్ ఎక్స్ పీరియన్స్. సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నాను.

**ఈ ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు?**

డైరెక్టర్ వెంకట్ ప్రభు ఈ క్యారెక్టర్ కోసం అప్రోచ్ అయ్యారు. లుక్ టెస్ట్ చేసిన తర్వాత క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?**

నాది యంగ్ మోడరన్, కాలేజ్ గోయింగ్ గర్ల్ క్యారెక్టర్. వెరీ ఫన్ అండ్ లవింగ్‌గా వుంటుంది. నా పర్శనల్ లైఫ్‌లో కూడా రిలేటబుల్ క్యారెక్టర్ ఇది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్‌కి ఒక లేయర్ వుంటుంది. కథలో నా క్యారెక్టర్‌కి చాలా ఇంపార్టెన్స్ వుంటుంది.సినిమా చాలా ఎక్సయిటింగ్ గా వుంటుంది.

**మహేష్ బాబుతో వర్క్ చేశారు. ఇప్పుడు విజయ్‌తో చేశారు. వారి మధ్య ఎలాంటి పోలికలు కనిపించాయి?**

ఈ ఇద్దరితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను.



ఇద్దరూ చాలా క్రమశిక్షణ గల హీరోస్. సెట్స్‌లో అందరినీ సమానంగా గౌరవిస్తారు. వారితో వర్క్ చేయడం లైఫ్ టైం ఆపర్చ్యునిటీ.

**గోట్ లో స్నేహ, లైలా లాంటి సినియర్స్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

స్నేహ, లైలా లాంటి సినియర్స్ తో వర్క్ చేయడం గ్రేట్ లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. కెరీర్ బినింగ్ లోనే ఇలాంటి అవకాశం రావడం ఆనందంగా వుంది. అందరూ నన్ను చాలా కేర్‌గా చూసుకున్నారు.

**డైరెక్టర్ వెంకట్ ప్రభు గారి గురించి?**

వెంకట్ ప్రభు గారు కూల్ పర్శన్. చిల్ గా వుంటారు. ఆయన ఫిల్మ్ మేకింగ్ యూనిక్ గా వుంటుంది. చాలా సపోర్టివ్‌గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్.

## అధైర్యపడకండి... మేమున్నాం

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తమ వంతు సాయం అందించటానికి హీరో చిరంజీవి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు. ఈ విషయం పలుసార్లు నిరూపితమైంది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ సెంటర్‌ను స్థాపించి ఇప్పటికే ఎందరికో అండగా నిలిచిన చిరంజీవి.. ప్రజలపై ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడల్లా ఇండస్ట్రీ తరపు నుంచి నేనున్నా అంటూ సాయం చేయటానికి ముందుకు వస్తుంటారు. చిరంజీవి తన కుటుంబం తరపు నుంచి కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించటమే కాకుండా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ప్రత్యేకంగా కలిసి చెక్‌ను అందించి వచ్చిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు మరియు వరదల కారణంగా సంభవించిన విధ్వంసాన్ని చూసి చలించిపోయిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భారీ విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి విరాళం అందించనున్నారు. అలాగే పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద ముంపు బారిన పడ్డ 400 పంచాయతీలకు.. ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. మొత్తంగా, పవన్ కళ్యాణ్ ఇరు తెలుగు రాష్ట్రాలకు కలిపి వ్యక్తిగతంగా రూ. 6 కోట్ల భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అక్కినేని నాగేశ్వరరావు గారు ఆపదలో ఆదుకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలవడానికి ఎప్పుడూ ముందుంటారు. వరద బాధితులని ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సహాయ నిధికి చెరో యాభై లక్షల రూపాయలను విరాళంగా అందిస్తున్నాం అన్నారు. సామాజిక సేవలతో పాటు, ఎవరికైనా ఆపద వస్తే ఆపన్నహస్తం అందించే వారి జాబితాలో ముందుంటారు హీరో అల్లు అర్జున్. ఇంతకు ముందు పలు మార్లు తన సహాయంతో మంచి మనసు చాటుకున్న ఈ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చూపాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరద ముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురుచూస్తున్న





వరద బాధితులకు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశాలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరద వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో అల్లు అర్జున్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా కోటి రూపాయాల విరాళం అందించడానికి ముందుకు వచ్చారు.

వరద భీభత్సంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఊహించని విధంగా ఆస్తినష్టం జరిగింది. వీరిని ఆదుకోవటానికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయి. ఇప్పుడు ఇలాంటి వారికి తమ వంతు సాయంగా నిలవటానికి తెలుగు చిత్ర పరిశ్రమ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో హీరో రామ్ చరణ్ సైతం తనవంతుగా కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం ప్రభాస్ 2 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కు కోటి రూపాయలు, తెలంగాణకు కోటి రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రభాస్ డొనేషన్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలకే కాదు దేశంలో ఏర్పడే ప్రకృతి విపత్తుల పట్ల స్పందిస్తూ తన వంతు బాధ్యతగా భారీ విరాళాలు ఇస్తుంటారు ప్రభాస్.

## ‘విశ్వం’ చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది

**- హీరో గోపీచంద్**



గోపీచంద్, శ్రీను వైట్ల, టీజీ విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ ‘విశ్వం’ హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ విడుదల, అక్టోబర్ 11న థియేట్రికల్ రిలీజ్ డైరెక్టర్ శ్రీను వైట్ల కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయడంలో ఎక్స్ పర్ట్. ముఖ్యంగా కామెడీని హ్యాండిల్ చేయడంలో దిట్ట. మాచో హీరో గోపీచంద్ తో శ్రీను వైట్ల రూపొందిస్తున్న స్టైలిష్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘విశ్వం’. ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ నరేష్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైయింది. గోపీచంద్, కావ్యా థాపర్ పాత్రల పరిచయం, వారి క్యారెక్టర్స్ లో కామెడీ స్పార్క్ ఆకట్టుకున్నాయి. టీజర్ లో ప్రముఖ నటీనటులతో కామెడిక్ సీన్స్ హిలేరియస్ గా వున్నాయి, టీజర్ చివరి భాగంలో యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. విశ్వ ప్రసాద్ గారికి థాంక్ యూ. ఆయన లేకపోతే ఈ సినిమా ఇంత స్మూత్ గా అయ్యేది కాదు. శ్రీనువైట్ల గారితో సినిమా చేయాలని చాలా ఇయర్స్ నుంచి అనుకుంటున్నాను. వన్ ఇయర్ బ్యాక్ ఆయన్ని ఓ పార్టీలో కలవడం, సినిమా చేద్దామని అనుకోవడం, అక్కడి నుంచి మా జర్నీ స్టార్ట్ అయ్యింది.

నేను చాలా మంది డైరెక్టర్స్‌తో వర్క్ చేశాను. శ్రీను వైట్ల గారు కంఫర్ట్ బుల్, హీరో డైరెక్టర్. హీరోని ఎలా చూపించాలనే కంప్లీట్ క్లారిటీ వున్న డైరెక్టర్. ఈ జర్నీ చాల ఎంజాయ్ చేశాను. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని వుంది. సినిమా చాలా బావొచ్చింది. ఒక మంచి ఎంటర్ టైనర్ చేయాలని అనుకున్నాను. ఈ సినిమా డెఫినెట్ గా మంచి హిట్ అవుతుందనే నమ్మకం వుంది’ అన్నారు.

## అక్టోబర్ 4న ‘శ్వాగ్’

కింగ్ అఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్టైన్మెంట్ తో ఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరుపొందిన శ్రీ విష్ణు సూపర్ హిట్ ‘రాజ రాజ చోరా’ తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకెండ్ కొలాబరేషన్ గా ‘శ్వాగ్’ తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

తాజాగా, మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అప్‌డేట్‌తో వచ్చారు. దసరాకి దాదాపు 10 రోజుల ముందుగా అక్టోబర్ 4న ‘శ్వాగ్’ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. పండుగ సెలవులు సినిమాకు ఫేవర్ గా ఉండబోతున్నాయి. సినిమా విడుదలకు దాదాపు నెల రోజుల సమయం ఉంది. రెగ్యులర్ అప్‌డేట్‌లతో రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ‘శ్వాగ్’ పాజిటివ్ రిపోర్ట్స్ తో దూసుకుపోతోంది. పోస్టర్లు, ఫస్ట్ సాంగ్ , రేజర్ వీడియో, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ కంటెంట్ ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరో నటిస్తుండగా, మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్య ప్రదీప్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. వేదరామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగ, నందు మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144